ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -171 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 28 సెప్టెంబర్ 2025

# హీరో విజయ్ సభలో తొక్కిసలాట



## 38 మంది మృతి

**వీరిలో ఆరుగురు చిన్నారులు,**
**-తమిళనాట విషాదం**
**16 మంది మహిళలు**
**వందలాదిమందికి గాయాలు**

**కరూర్ : సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ ర్యాలీలో విషాదం చోటు చేసుకుంది. శనివారం కరూర్‌లో జరిగిన ర్యాలీకి భారీఎత్తున ప్రజలు హాజరయ్యారు. కిక్కిరిసిన ఆ జన సందోహాన్ని ఉద్దేశించి విజరు ప్రసంగిస్తుండగా, తీవ్రంగా తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో 36 మంది మరణిం చారని అధికారులు తెలిపారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు, 16 మంది మహిళలు, 11 మంది పురుషులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విజయ్ సాగిస్తున్న పర్యటనలో భాగంగా కరూర్‌లోని వేలుచామిపురంలో శనివారం నిర్వహించిన బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సభ నిర్వహించేందుకు పోలీసులు అనుమతించగా..



విజయ్ సాయంత్రం 6 గంటలకు చేరుకున్నారు. కరూర్‌తోపాటు సమీపంలోని మూడు జిల్లాల నుంచి వచ్చిన విజయ్ అభిమానులు, మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన పార్టీ స్వచ్ఛంద కార్యకర్తలు దాదాపు ఆరుగంటలపాటు ఎండలో వేచి ఉన్నారు. ప్రజలు ఎక్కువగా, కిక్కిరిసిపోయి వుండడం, వేడిగా ఉండడంతో సభ జరుగుతుండగానే అనేకమంది ఊపిరాడక కండ్లు తిరిగి పడిపోయినట్టు తెలుస్తోంది. మిగతా 2లో.

## ఎపిలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

- పర్యాటకంతో ఎన్నో దేశాలు అభివృద్ధి
- మనదేశంలో ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రాలు
- పర్యాటకం గేమ్ ఛేంజర్ అన్న సిఎం చంద్రబాబు




విజయవాడ, **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ప్రస్తుతం కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలో టూరిజం కీలకంగా మారిందని, టూరిజాన్ని నమ్ముకునే అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. టూరిజం వల్ల ఏజెన్సీలోనూ అనేక మంది ఉపాధి పొందుతున్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం.. ఇది గేమ్ ఛేంజర్. పర్యాటక ప్రాజెక్టులకు ప్రత్యేక ప్యాకేజీలు, రాయితీలు ఇస్తున్నామని అన్నారు. మిగతా 2లో...

## 23 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

**ఏపీ అసెంబ్లీ నిరవధిక వాయిదా...**
**మొత్తం 46 గంటల పాటు సాగిన చర్చలు**
**మూడు బిల్లులను ఉపసంహరించుకున్న ప్రభుత్వం**
**సమావేశాలకు గైర్హాజరైన ప్రతిపక్ష నేత జగన్**



అమరావతి **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి. ఎనిమిది రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ వి. అయ్యన్న పాత్రుడు శనివారం ప్రకటించారు. ఈ సెషన్‌లో మొత్తం 23 బిల్లులను సభ ఏకగ్రీవంగా ఆమోదించడం విశేషం. మిగతా 2లో...

## అక్టోబరు 4న ఆర్థికసాయం

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం**
**అక్టోబరు 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు నగదు జమ**
**రాష్ట్రవ్యాప్తంగా 2.9 లక్షల మంది డ్రైవర్లకు ప్రయోజనం**
**అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన**
**అర్హులైన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని ప్రభుత్వం హామీ**
**పెండింగ్ చలాన్లు క్లియర్ చేసుకున్న వారికీ వర్తింపు**



2లో.

## ఏపీ పర్యటనకు మోదీ...

**చంద్రబాబు, పవన్‌తో కర్నూలులో భారీ ర్యాలీ**

- అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్‌కు రానున్న ప్రధాని మోదీ
- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన
- శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్న ప్రధాని



2లో.

## పేరెంట్స్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

**: గ్రూప్-1 అభ్యర్థులకు నియామకపత్రాల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**ఉద్యోగుల జీతంలో 10 శాతం తల్లిదండ్రుల ఖాతాల్లోకి**
**-త్వరలో చట్టం తెస్తాంపదేండ్ల పాలకులు విశ్వాసఘాతకులు**
**మేథోశక్తిని చాటాలి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** 'పిల్లల చదువులు, ఉద్యోగాల సాధన కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడతారు. అవసరమైన డబ్బులు ఇస్తూ, వారి భవిష్యత్ కోసం సర్వం త్యాగం చేస్తారు. ఉద్యోగం వచ్చాక తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయొద్దు. అలా చేస్తే ఉద్యోగుల జీతంలో పది శాతం కోత విధించి, పేరెంట్స్ ఖాతాల్లో వేస్తాం. దీనిపై త్వరలోనే చట్టం తెస్తాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మిగతా 2లో.



## కాంగ్రెస్ బాకీ కార్డ్ ఉద్యమం

**ఆ పార్టీ మోసాలను వివరించేందుకే**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




2లో.

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి..


**జనసేన శ్రేణులకు, అభిమానులకు పవన్ పిలుపు**



2లో.

## దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్...

**ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ**
**టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన**
**26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు**



2లో.

## మూసీ ఉగ్రరూపం

**వరద నీటిలో ఎంజీబీఎస్.. బస్సుల రాకపోకలు నిలిపివేత**

హైదరాబాద్ **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** మూసీ నది హైదరాబాద్‌ను అతలాకుతలం చేసింది. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగిపోవటంతో మూసీ నదికి ఇరువైపు లా ఉన్న కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. ఎన్నడూ లేనివిధంగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్‌ను వరద ముంచెత్తింది. మిగతా 2లో...



# హీరో విజయ్ సభలో తొక్కిసలాట

అభిమానుల్లో కొంతమంది తమ నటుడిని దగ్గర నుంచి చూడాలనే ఉద్దేశంతో బస్సు సమీపంలోకి వెళ్లడానికి ప్రయత్నించడంతో తొక్కిసలాట మొదలైనట్టు అధికారులు చెబుతున్నారు. వీరిని వెంటనే కరూర్ ప్రభుత్వ ఆస్పత్రికి, సమీపంలోని ప్రయివేటు ఆస్పత్రులకు హుటాహుటిన తరలించారు. 500మందికి పైగా ఇప్పటికే ఆస్పత్రుల్లో చేరినట్టు తెలుస్తోంది. మరో 400మందికి పైగా తీసుకువస్తున్నారని సీనియర్ పోలీసు అధికారి దేవిడ్సన్ దేవాశీర్వాదం తెలిపారు. తొక్కిసలాట సమాచారం అందడంతో షెడ్యూల్ సమయానికి కన్నా ముందుగానే విజయ్ తన ప్రసంగాన్ని ముగిం చేశారు. అవసరమైన సాయాన్ని యుద్ధ ప్రాతిపదికన అందజేయాల్సిందిగా ఆదేశించారు. మరోపక్క జనాల రద్దీ బాగా వుండడంతో అంబులెన్సులు అవసర మైన చోటుకు వెళ్లడానికి కూడా బాగా సమయం పట్టేసింది.

**ఒక్కొక్కరికి రూ.10 లక్షల నష్టపరిహారం**

కరూర్ తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున సాయం చేస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ చెప్పారు. తనకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని సీఎం స్టాలిన్ అన్నారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారికి రూ.1 లక్ష పరిహారం అందించనున్నట్టు వివరించారు. శనివారం రాత్రి 9.40 గంటలకు సచివాలయానికి వచ్చిన ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆయన కరూర్ వెళ్లనున్నారు.

## 23 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

ఈ సమావేశాలు మొత్తం 8 రోజుల పాటు 45 గంటల 53 నిమిషాల పాటు కొనసాగాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, పరిపాలన, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సభ్యులు చర్చించారు. ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేశారు. అయితే, మరో మూడు బిల్లులను ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. వీటితో పాటు ఆరు ముఖ్యమైన అంశాలపై సభలో సుదీర్ఘంగా చర్చ జరిగింది.

సమావేశాల ముగింపు సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, "సభలో ప్రవేశపెట్టిన అన్ని బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. ఇప్పుడు సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నాం" అని తెలిపారు.కాగా, ఈ సమావేశాలకు వైసీపీ అధినేత జగన్ హాజరుకాకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరాక జరిగిన ఈ తొలి సమావేశాలు ఫలవంతంగా ముగిశాయని, తదుపరి సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్‌తో పాటు మరిన్ని కీలక విధానాలపై చర్చించే అవకాశం ఉందని అధికార వర్గాలు అంటున్నాయి.

# ఏపీ పర్యటనకు మోదీ...

## చంద్రబాబు, పవన్‌తో కర్నూలులో భారీ ర్యాలీ

- అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్‌కు రానున్న ప్రధాని మోదీ

అమరావతి **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. అక్టోబర్ 16వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటిస్తారు. తొలుత ఆయన శ్రీశైలం క్షేత్రానికి వెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం కర్నూలులో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లతో కలిసి రోడ్‌షో నిర్వహిస్తారు. జీఎస్టీ సంస్కరణల అంశంపై కూటమి నేతలు ముగ్గురూ కలిసి ఈ భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఈ వివరాలను మంత్రి నారా లోకేశ్.. శాసనమండలి లాబీలో ఇతర మంత్రులు, ఎమ్మెల్సీలతో మాట్లాడుతూ ప్రస్తావించినట్లు సమాచారం. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# మూసీ ఉగ్రరూపం

(మొదటి పేజి తరువాయి)

దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. వారిని హైడ్రా, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది బయటకు తరలించారు. ముందు జాగ్రత్తగా మూసీ నదిపై ఉన్న లో లెవల్ వంతెనలు మూసేశారు. పురానాపూల్, చాదర్‌ఘాట్, మూసారంబాగ్ కాజ్‌వేలను మూసేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మూసీ నదికి భారీ వరద పోటెత్తింది. దీంతో శుక్రవారం రాత్రి అధికారులు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లను ముందస్తు హెచ్చరిక చేయకుండానే ఎత్తేయడంతో దిగువన ఒక్కసారిగా వరద ప్రవాహం పెరిగిపోయింది. వెంటనే స్పందించిన హైడ్రా, ఎస్‌డీఆర్ఎస్ విభాగాలు.. మూసీ వెంట ఉన్న కాలనీల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అధికారులు, పోలీసులు మూసీ పరీవాహక ప్రాంతాల్లో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. చాదర్‌ఘాట్ తదితర ప్రాంతాల వరద బాధితులకు హెలికాప్టర్, డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.

**మూసీ పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలెర్ట్**

మూసీ పరివాహక ప్రాంతాల్లో నీరు చేరుతుందన్న సమాచారంతో రెవెన్యూ, జీహెచ్ఎంసీ పోలీసు శాఖలు అప్రమత్తమయ్యాయి. ముఖ్యంగా చాదర్‌ఘాట్, శంకర్‌నగర్, గోల్నాక డివిజన్ పరిధిలోని కృష్ణానగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రదేశాలకు తరలించారు. పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాల్స్‌ను పునరావాస కేంద్రాలుగా మార్చి బాధితులకు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. నది ఉధతి పెరగడంతో ముసారంబాగ్ బ్రిడ్జిని మూసేశారు. రాకపోకలను నిలిపేశారు. జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు.

# పేరెంట్స్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

(మొదటి పేజి తరువాయి)

శనివారంనాడిక్కడి శిల్పకళావేదికలో గ్రూప్-1 పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు అందచేశారు. మొత్తం 563 గ్రూప్-1 పోస్టులకుగాను 562 మంది అభ్యర్థులను టీజీపీఎస్సీ 18 శాఖలకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలంగాణ గడ్డకు చరిత్ర, పౌరుషం ఉన్నాయనీ, ఏమారుమూల పల్లె, తండా, గ్రామానికి వెళ్లినా ఆ స్ఫూర్తి కనిపిస్తుందన్నారు. సామాజిక న్యాయం. సమాన అవకాశాల కోసం తెలంగాణలో అనేక పోరాటాలు ఇదే చైతన్యంతో జరిగాయని వివరించారు. పదేండ్లు అధికారంలోఉన్నా, గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వకుండా, నిరుద్యోగుల్ని ఏమాత్రం పట్టించుకోకుండా, నిర్లక్ష్యంతో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి నమ్మకద్రోహులుగా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. ఆరు దశాబ్దాల ఉద్యమాన్ని ఒకే కుటుంబం, ఒకే పార్టీకి ఆపాదించుకోవాలని చూశారనీ, ప్రజలు రెండు సార్లు గెలిపించేసరికి కారణజన్ములమనుకుని విర్రవీగారని విమర్శించారు. అలాంటి విశ్వాసఘాతకులు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. పదేండ్ల పాలనలో టీజీపీఎస్సీని అంగడిసరుకుగా మార్చారనీ, దానిలో ఆర్ఎంపీ డాక్టర్‌ను సభ్యుడిగా నియమించి, ప్రశ్నాపత్రాలను జిరాక్స్ కేంద్రాల్లో అమ్ముకున్నారని ఆక్షేపించారు.

టీజీపీఎస్సీని యూపీఎస్సీ కంటే మెరుగ్గా తీర్చిదిద్దామనీ, ఉన్నత హెూదాల్లో ఉన్న వారిని చైర్మెన్లు, సభ్యులుగా నియమించామని గుర్తు చేశారు. టీజీపీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రం కాదని చెప్పారు. కొందరు కడుపు నిండా విషం పెట్టుకుని అభ్యర్థులను దెబ్బతీయాలనుకున్నారని వ్యాఖ్యానించారు. గ్రూప్-1 పోస్టుల్ని రూ.రెండు కోట్లు, మూడు కోట్లకు అమ్ముకున్నానని తనపై కొందరు ఆరోపణలు చేశారని చెప్పారు. అసలు ఏనాడైనా మీతో కలిసి చారు అయినా తాగానా?అని ప్రశ్నించారు. 2023 డిసెంబర్‌లో కూడా ఇంత ఆందోళన చెందలేదనీ, గ్రూప్-1 నియామకాల విషయంలో ఆందోళన చెందానని అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల భవిష్యత్తే, తెలంగాణ భవిష్యత్ అని చెప్పారు. ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి దేశానికే ఆదర్శంగా తెలంగాణ మోడల్‌ను తయారు చేయాలని కోరారు. కోచింగ్ సెంటర్ల కుట్రను అర్థం చేసుకోవాలనీ, హైకోర్టులో వాదించిన న్యాయవాదుల వెనుక ఎవరున్నారో తెలుసుకోవాలన్నారు. 2011లో గ్రూప్-1 నోటిఫికేషన్ వస్తే, 2018లో నియామకాలు జరిగాయని గుర్తు చేశారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన 19 నెలల్లో నోటిఫికేషన్ ఇచ్చి, నియామకాలను పూర్తి చేశామన్నారు.

# హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి..

### జనసేన శ్రేణులకు, అభిమానులకు పవన్ పిలుపు

హైదరాబాద్ **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**

తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొని, బాధితులకు అండగా నిలవాలని తెలంగాణ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లో మూసీ నదికి వరద పోటెత్తడంతో మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) సహా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో వరద బాధితులకు మనోధైర్యం కల్పించడం అత్యవసరమని ఆయన అన్నారు. జనసేన శ్రేణులు తక్షణమే స్పందించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. బాధితులకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ వారికి ధైర్యం చెప్పాలని సూచించారు.

ఇదే సమయంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న సహాయక కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా జనసైనికులు తమ వంతు సాయం అందించాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనలతో పాటు వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎపిలో పర్యాటక అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజి తరువాయి)

విజయవాడలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ సదస్సులో సీఎం మాట్లాడారు. మా చిన్నప్పుడు గుడికి వెళ్లడమే టూరిజం అనుకునేవాళ్లం. పర్యాటకం విషయంలో ప్రజల ఆలోచనలు మారాయి. ఆ ఇజం.. ఈ ఇజం లేదు.. ఇప్పుడు ప్రతిచోటా టూరిజం. ప్రపంచంలో ఎక్కువ మంది టూరిస్టులు భారత్ నుంచే వెళ్తున్నారు. మన దేశంలో ఉన్న పర్యాటక కేంద్రాలు ప్రపంచంలో మరెక్కడా లేవు. దేశీయ పర్యాటకులను ఆకర్షిస్తే చాలు.. వివిధ రకాల ఆదాయం వస్తుంది. అందరితో చర్చించి మెరుగైన టూరిజం పాలసీ తీసుకొచ్చాం. పర్యాటక కేంద్రాల్లో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాలు జరిగేలా చూడాలి. పర్యాటకులు కొన్ని రోజులు ఉండేలా చూడాలి. ఇప్పుడు వెల్‌నెస్ సెంటర్లకు డిమాండ్ పెరుగుతోంది. పర్యాటక కేంద్రాలను బాగా మార్కెటింగ్ చేసుకోవాలన్నారు. కూచిపూడి, కొండపల్లి, ఏటికొప్పాకను అభివృద్ధి చేస్తాం. గండికోట,

అరకులో ఉత్సవాలు నిర్వహించాం. దసరా అంటే కోల్‌కతా, మైసూరే కాదు.. విజయవాడ కూడా గుర్తుకు రావాలి. దేశంలోనే నెంబర్ వన్ సిటీ-గా విజయవాడ నగరం మారతుంది. రాయలసీమలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం. మనకు తిరుపతి, శ్రీశైలం, మంత్రాలయం, కాణిపాకం శ్రీకాళహస్తి ఉన్నాయని సీఎం వివరించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ హోమ్ స్టే పోర్టల్‌ను సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, సత్య కుమార్ యాదవ్, ఎమ్మెల్యే బోండా ఉమా తదితరులు పాల్గొన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి స్వర్ణ యుగం లాంటి దశ, దిశను సీఎం చంద్రబాబు కల్పిస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ వ్యాఖ్యానించారు. 15 నెలల కాలంలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం వచ్చిందని ఉద్ఘాటించారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఏపీ కార్వాన్ టూరిజం బస్సులను పరిశీలించారు సీఎం. బస్సులో ఉన్న సౌకర్యాలు, వసతులు గురించి సీఎంకు వివరించారు అధికారులు. బస్సులో డైనింగ్ తరహా ఏర్పాట్లు- కూడా ఉంటే బాగుంటుందని సూచించారు సీఎం. ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకుని.. అవసరమైతే మార్పులు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి అందాలను అభివృద్ధి చేయడం ద్వారా నేడు అద్భుతమైన ప్రదేశాలుగా మారాయని వివరించారు. పర్యాటక రంగంలో సుస్థిరమైన మార్పు వచ్చిందని చెప్పడానికి ఏపీ ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. క్యాపిటల్, సోషలిజం, కమ్యూనిజం గురించి చాలా మంది మాట్లాడతారని.. కానీ వాటి గురించి మనకు వద్దని.. మనం టూరిజం గురించి మాట్లాడదామని పిలుపునిచ్చిన ఏ-కై-క నాయకులు చంద్రబాబు అని గుర్తుచేశారు మంత్రి కందుల దుర్గేష్. చంద్రబాబు కారణంగా నేడు రూ.10,644 కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కూడా పర్యాటక రంగానికి నిధులు ఇచ్చి సహకరిస్తుందని తెలిపారు. నేడు కొత్త కొత్త పాలసీల విధానాలను తెచ్చి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేస్తూ.... సరికొత్త పర్యాటక ప్రాంతాలను ఆవిష్కరిస్తున్నారని చెప్పుకొచ్చారు. కార్వాన్ టూరిజం బస్సుల ప్రత్యేకతలను ఇప్పుడు అందరూ చూశారని తెలిపారు. పర్యాటక శాఖలో ఉన్న అధికారుల టీమ్ సమష్టిగా పని చేస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నారని ప్రశంసించారు. తమ వెనుకాల చంద్రబాబు ఉంటూ.. ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్నందుకు ఆయనకు పర్యాటక శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్. ప్రపంచ పర్యాటక దినోత్సవం.. ఇదే రోజు 2000 సంవత్సరంలో చంద్రబాబుతో కలిసి ఆయన ఆలోచనలు పంచుకున్నానని ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత నేడు మళ్లీ టూరిజం కొత్త పాలసీని ఏపీలో అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఇప్పుడు చంద్రబాబు ద్వారా టూరిజం గైడ్ లైన్స్‌ను ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. పర్యాటక రాష్ట్రంగా అభివృద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. ఈ ఏడాది ఏపీ వ్యాప్తంగా 8 మెగా ఈవెంట్లు-, ప్రతి జిల్లాలో ఈవెంట్లు- నిర్వహించామని తెలిపారు. టూరిజంలో 20శాతం గ్రోత్ తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని.. అదే లక్ష్యంతో పని చేస్తున్నామని నొక్కిచెప్పారు. దేశవ్యాప్తంగా టూరిజం అభివృద్ధిలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేది తమ టార్గెట్ అని ఐఏఎస్ అధికారి అజయ్ జైన్ పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్...

## ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

ఒడిశా **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది.

**భారత టెక్ దిగ్గజాల భాగస్వామ్యం**

ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం**

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డ్ ఉద్యమం

## ఆ పార్టీ మోసాలను వివరించేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**

కాంగ్రెస్ చేసిన మోసాలను రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు 'కాంగ్రెస్ బాకీ కార్డ్' ఉద్యమం మొదలు పెట్టినట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ ఉందో తెలిపేలా ఉద్యమం ఉంటుందని చెప్పారు. హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ కు పంచాయతీ, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం మాజీ మంత్రులతో కలిసి హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో 'కాంగ్రెస్ బాకీ కార్డు' పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారం కోసం కాంగ్రెస్ అడ్డమైన హామీలిచ్చిందని విమర్శించారు. గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొదిలేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీఆర్ఎస్ పార్టీ సమరశంఖం పూరించిందని ప్రకటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారెంటీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలోని ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందో లెక్కలతో సహా ప్రజల ముందుంచేందుకు 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని మొదలుపెట్టినట్టు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీ కార్డుకు విరుగుడే ఈ 'బాకీ కార్డు' అని హెచ్చరించారు. తమను మోసం చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పే అవకాశం ప్రజలకు వచ్చిందని తెలిపారు. బాకీ కార్డును బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్తారని చెప్పారు. కాంగ్రెస్‌ను నమ్మితే ప్రజలు మోసపోతారని కేసీఆర్ ముందు చెప్పిందే నేడు నిజమైందని తెలిపారు. మొదటి క్యాబినెట్‌లోనే హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 30కి పైగా క్యాబినెట్ సమావేశాలు నిర్వహించినా ఆ ఊసే లేదని ఎద్దేవా చేశారు. బాకీ కార్డులో ప్రతి అక్షరం రేవంత్ సర్కార్ మోసానికి నిలువుటద్దమని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని వర్గాలను నిలువునా ముంచిందని కేటీఆర్ విమర్శించారు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, రూ.2 లక్షల రుణమాఫీ, వరికి రూ.500 బోనస్, కౌలు రైతులు, రైతు కూలీలకు రూ.15 వేలు, రూ.12 వేలు ఇస్తామన్న హామీల మేరకు అవి బాకీలు కావా? అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల హామీ, నెలకు రూ.4 వేలు నిరుద్యోగ భృతి హామీకి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఒక్కో మహిళకు నెలకు రూ.2,500 హామీ మేరకు రూ.55 వేల చొప్పున, పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం హామీ మేరకు 8 లక్షల మంది ఆడబిడ్డలకు 8 లక్షల తులాల బంగారం ఇవ్వకపోవడం నయవంచన కాదా? అని మండిపడ్డారు. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.4 వేల పెన్షన్ హామీ మేరకు ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు నెలకు రూ.6 వేలు హామీ మేరకు ఒక్కొక్కరికి రూ.44 వేలు బాకీ ఉన్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం, విద్యార్థినులకు స్కూటీలు, యువతకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు, ఆటో డ్రైవర్లకు రూ.24 వేలు బాకీ ఉందని కేటీఆర్ తెలిపారు.

# కుప్పం కొత్తపేటలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం

## -ముఖ్యఅతిథి,కుప్పం 11 వ క్లస్టర్ ఇన్చార్జి,కన్నన్

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 27 :**
కుప్పం పట్టణంలోని కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషంగా నిలిచింది. కార్యక్రమానికి స్థానిక వైద్యాధికారులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యాధికారి గంగాదేవి, ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు విజయకుమారి, వైద్యులు హరిత, కొత్తపల్లి వైద్యులు సుభాష్ రాజ్ ప్రత్యేక అతిథులుగా విచ్చేసి మహిళల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించారు. మహిళా శక్తి పెంపుతోనే సమాజం బలపడుతుందని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన గంగాదేవి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. ఒక తల్లి ఆరోగ్య పరిరక్షణతోనే పిల్లల భవిష్యత్తు సురక్షితం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు గ్రామీణ మహిళలకు వరప్రసాదం



లాంటివి. ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని సూచించారు. కార్యక్రమానికి రాజకీయ ప్రముఖుల రాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, పట్టణ కోర్ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, యూనిట్ ఇన్చార్జి ముఖేష్, టిఎన్ఎస్ఎఫ్ మునియప్ప, టిడిపి కుమ్మర సాధికార కమిటీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్, బూత్ ఇన్చార్జి కృష్ణ నాట్టార్, స్థానిక వార్డు అధ్యక్షులు సుకుమార్, మురళి, నాయకులు ఆర్ముగం తదితరులు



పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా సాధికారతకు సంఘీభావం తెలిపారు. వారు నాయకులు మాట్లాడుతూ మహిళల శక్తివంతమైన పాత్రతోనే సమాజం అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తున్నాం అని అన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సశక్తమవుతుందని వారు గుర్తుచేశారు. కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైద్యులు వారికి ఉచిత వైద్య సలహాలు అందించారు. రక్తపోటు, మధుమేహం, రక్తహీనత వంటి సమస్యలపై పరీక్షలు నిర్వహించారు.

# గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం





**గుత్తి సెప్టెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం. గుత్తి పట్టణము లోని గుత్తి కోట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న సాయి తైక్వో%శీ%డో స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవానికి సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుత్తి మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం గుత్తి కోట ప్రాంతంలో ప్రతి సంవత్సరం జరుపుకోవడం అభినందనీయం అన్నారు. పురాతన కట్టాడాల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. గుత్తి కోటకు కూడా దాదాపుగా మౌర్య సామ్రాజ్యం నుండి బ్రిటిష్ వరకు చరిత్ర ఉందని గుత్తి కోటను కూడా యూనిస్కో సంస్థ గుర్తించాలని ఈ సందర్భంగా తెలిపారు. సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ మాట్లాడుతూ సమితి బాధ్యత పురాతన సంస్కృతి, సంపద, చరిత్రను కాపాడడమే ద్యేయంగా సంరక్షణ సమితి స్థాపించిన నాటి నుండి ప్రతీ సంవత్సరం ప్రపంచ పర్యాటక దినోత్సవాలు జరుపుచున్నామని, ఈ సందర్భంగా దేశంలోని పురాతన కట్టడాలను సంరక్షణ దిశగా తీసుకొని పోవలసిన బాధ్యత ప్రతీ భారత పౌరుడు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి తైక్వో%శీ%డో మాస్టర్ సాయి ని మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా గుత్తి పట్టణంలోని సామాజిక కార్యకర్త నజీర్ ను, మునిసిపల్ సానిటరీ ఫిల్డ్ అసిస్టెంట్ రాజేంద్రకుమార్ లను ఘనంగా సన్మానించారు.అటు పిమ్మట సాయి తైక్వో%శీ%డో విద్యార్థుల మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థుల ప్రతిభను కమీషనర్ ప్రశంశించారు.ఈ కార్యక్రమం లో సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సమితి సోషల్ మీడియా కన్వినర్ శివ, మునిసిపల్ సిబ్బంది, సాయి అకాడమీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల సంక్షేమానికి కృషి

## : నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్

**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27 :**
నియోజకవర్గంలో బంగారు కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ తగిన చర్యలు చేపడతామని మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ తెలిపారు. శనివారం మూడవ సచివాలయంలో ఆయన దత్తత తీసుకున్న బంగారు కుటుంబ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి బంగారు కుటుంబానికి శ్రేయస్సు కల్పించడమే మా లక్ష్యం అని అన్నారు. దత్తత తీసుకున్న కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేస్తామని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రస్తావన చేస్తూ బంగారు



కుటుంబాలందరికీ రేషన్ కార్డులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని, ఎవరూ వెనుకబడిపోకుండా చూడటం తన బాధ్యతగా భావిస్తున్నానని స్పష్టం చేశారు. సమావేశంలో బంగారు కుటుంబ సభ్యులు తమ సమస్యలను జాకీర్ దృష్టికి తీసుకువచ్చారు. తాము ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, గృహావసరం, విద్యా సౌకర్యాలు, ఉద్యోగావకాశాల కోసం సరైన మార్గం చూపాలని కోరారు. దీనిపై జాకీర్ వెంటనే స్పందిస్తూ, "ప్రతి సమస్యకు పరిష్కారం చూపించడానికి కృషి చేస్తానని ప్రతి బంగారు కుటుంబం అభివృద్ధి చెందాలి. దాని కోసం నేను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొని అవసరమైన వివరాలను నమోదు చేశారు. బంగారు కుటుంబాల సంక్షేమానికి అధికార స్థాయిలో అన్ని చర్యలు తీసుకోవాలని జాకీర్ ఆదేశించారు. ఈ సమావేశం ద్వారా స్థానికంగా బంగారు కుటుంబాలకు ఒక కొత్త ఆశ వెలిగిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. మా తరఫున మొదటిసారిగా ఇంత ప్రాధాన్యతనిస్తూ కౌన్సిలర్ నేరుగా మా మధ్యకు రావడం మాకు ఆనందం కలిగించింది. మా సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం వచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జన్మదిన జయంతి





**మెదక్ 27 సెప్టెంబర్ రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ110జయంతినిపురస్కరించుకునిఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూస్వాతంత్రోద్యమ సాధనలో,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కొండా లక్ష్మణ్ చేసిన కృషి, నిస్వార్థ సేవలను వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పొంగుతున్న మంజీర జలాలు

## జల దిగ్బంధమైన ఏడుపాయల



**సెప్టెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్) నర్సాపూర్**
సింగూరి నుంచి లక్ష క్యూసెక్కుల నీటిని వదలడంతో కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి నుండి ఏడుపాయలకు వెళ్ళేటటువంటి దారిలో ఉన్న బ్రిడ్జి లను తాకుతూ ప్రవహిస్తున్న మంజీర జలాలు మొదటి బ్రిడ్జి వద్ద దారి బ్లాక్ చేయబడింది.. పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.మరియు చిలిపిచేడ్ మండల్ చాముండేశ్వరి ఆలయం వద్ద నుండి జోరుగా పొంగి పొర్లుతున్న జలాలు

# శాకాంబరీ దేవి అలంకారంలో శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి

**చౌడేపల్లి సెప్టెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్**
ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజున అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాలు అనంతరం శాకాంబరి దేవి అలంకారము చేశారు వివిధ రకాల కూరగాయలు పండ్లతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి ,సుగుణ, చౌడేపల్లి మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి ప్రకాష్, పద్మావతి, శ్రీనివాసులు ,సుమలత, శబరిస్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత మోహన్ బాబు, పద్మజ ,తిరుపతి జ్యోతిమ్మ, పుంగనూరు మహేంద్ర, రాధాదేవి లు శాఖాంబరి అలంకారానికి ఉభయ దారులుగా వ్యవహరించారు. ఉపయోదారులను చండీ గణపతి హెూమాలలో భాగస్వాములు చేశారు .ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి అమ్మవారి ప్రతిమ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ అధికార, అర్చక సిబ్బంది సేవలందించారు.



# గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ.

## మెదక్ మాజీ ఎమ్మెల్యే. పద్మ దేవేందర్ రెడ్డి.

**మెదక్ 27 సెప్టెంబర్ రిపబ్లిక్ న్యూస్)**
నిజాం నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలు, స్వాతంత్ర ఉద్యమ పోరాటంతో పాటు తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కొనియాడారు.ఈ మేరకు శనివారం



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను మెదక్ జిల్లా కేంద్రంలోని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు ,నాయకులు ,పద్మశాలి సంఘం నాయకులతో కలిసి యం. పద్మ దేవేందర్ రెడ్డి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కొండ లక్ష్మణ్ బాపూజీ లాంటి నాయకులు అరుదు అని,తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన ఆయన నిజమైన త్యాగధనుడని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అనుసరించిన మార్గం ఈ తరం నాయకులకు మార్గదర్శకమని అన్నారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన బాపూజీ చూపిన దారిలోనే ముందుకు సాగుదామని అని తెలిపారు. నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొప్ప పోరాటం చేశారన్నారు.దేశ స్వాతంత్రం కోసం ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా అధ్యక్షులు మేకల .జయరాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు భీమరి కిషోర్, ఆర్కే శ్రీనివాస్, వంజరి. జయరాజ్, నాయకులు లింగారెడ్డి, ప్రభు రెడ్డి ,కేవల్ జగదీష్, చింతల. నర్సింలు, తుమ్మ. లక్ష్మీనారాయణ,మెడిశెట్టి శంకర్, రాజు, సాయిలు, మధు, గౌస్ ఖురేషి,బట్టి. ఉదయ్, రుక్మాచారి, అమీర్, రంజిత్ నాయక్, తరుణ్ నాయక్,పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్యాల్ టు అల్మాయిపేట్ బ్రిడ్జు వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**సెప్టెంబర్ 27( రిపబ్లిక్ న్యూస్ ) నర్సాపూర్**
ఇప్పటికైనా రైతులు నష్టపోకుండ శాంతించాలని నర్సాపూర్ %మీూా% సునీత లక్ష్మరెడ్డి పూజ చేశారు ఇందులో పాల్గొన్నవారు మాజీ %గ్రుజ% ఆశయ్య %దీ=ా% సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మాజీ కార్మిక బోర్డు చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి గారు %ూాజూ% డైరెక్టర్ ఆగమయ్య శ్రీకాంత్ రెడ్డి మాజీ వార్డ్ మెంబర్ వీరారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీకాంత్ సికింద్లపూర్ యువ నాయకులు ర్యకం సురేష్ మరియు ఎర్రుల సురేష్ గొల్ల బీరప్ప మధు తదితరులు పాల్గొన్నారు

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎంపిపి

**మహానంది, సెప్టెంబర్27, (రిపబ్లిక్ న్యూస్):**
అధిక వర్షాల కారణంగా ఇబ్బంది పడుతున్న లోతట్టు ప్రాంతాలను ఎంపీపి బుడ్డారెడ్డి యశశ్విని పరిశీలించారు. తిమ్మాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో భారీ వృక్షం నేలవాలి ఇళ్లు ధ్వంసం అయిన నిరుపేద బాధితులకు సొంతంగా రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.అబ్బీపురం చెంచుగూడెం లో



పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులకు అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి వడ్డించి, కాలనీ వాసులతో కలిసి భోజనం చేశారు. విద్యుత్ సమస్యలపై కాలనీవాసులు తెలుపగా వెంటనే విద్యుత్ ఏఈ ప్రభాకర్ రెడ్డికి ఫోన్ చేసి సమస్యను వివరించి, పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల,ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పవన కుమార్, ఏపీవో మల్లికార్జున,అబ్బీపురం సర్పంచ్ శవ్య శ్రీలక్ష్మి,పంచాయతీ సెక్రెటరీ నాగజ్యోతి, వీఆర్వో మోహన్, గ్రామ సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు కందుల భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దస్తగిరి,ఉల్లి మధు,తెలుగుగంగ 9 వ బ్లాక్ ఛైర్మెన్ హరి ప్రసాద్ రెడ్డి , సిపిఐ జిల్లా కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి సామేలు,తదితరులు పాల్గొన్నారు. మరియు తిమ్మాపురం గ్రామంలో రింగు రోడ్డు వెంట ఉన్న వంక కాలువ వెంట సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి పూడికతీత పనులు చేపట్టి వర్షపు నీరు వెళ్లాలా చేశారు.

# కార్యకర్తలతో కలిసి ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి దర్శనం చేసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**మెదక్ 27 సెప్టెంబర్ రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా పాపన్నపేట మండలం మంజీరా నది తీరాన వెలిసిన ప్రసిద్ధి ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గభవాని మాత ఆలయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గార్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికీ ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందిం చారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని దుర్గమ్మను కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొనారు.



# వేములవాడ రాజన్నను దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి.

**సెప్టెంబర్ 27**
**మెదక్ జిల్లా( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణలో దక్షిణ కాశిగా ప్రసిద్ధి పుణ్యక్షేత్రం అయిన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరీ స్వామి వారిని శనివారం మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నాయకులతో కలసి శనివారం కోడేమొక్కలను చెల్లించుకొని,స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు.



## దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** ఇంద్రకీలాద్రిపై శ్రీ లలిత త్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గమ్మను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, సన్నిహితులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు సంపూర్ణ వేద ఆశీర్వచనం అందించారు. కనకదుర్గమ్మ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపిస్తున్నారని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.దేవి శరన్నవరాత్రుల సందర్భంగా విజయవాడ దుర్గమ్మ అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి కరుణకటాక్షాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో అనంతపురం అర్బన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.

## ఫుట్ బాల్ ఫైనల్ మ్యాచ్ కు హాజరైన గుమ్మనూరు ఈశ్వర్







**గుత్తి సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి ఆర్ఎస్ రైల్వే ఇన్స్టిట్యూట్ గ్రౌండ్ నందు జరుగుతున్న ప్రేమ్ మరియు సూరి జ్ఞాపకార్థంగా జరుగుతున్నటువంటి ఫుట్ బాల్ ఫైనల్ మ్యాచ్ లకు ముఖ్య అతిదిగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ గారు మాట్లాడుతూ గేమ్స్ అనేవి మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి మంచివి అని ఫుట్బాల్ గేమ్ ఆడటం వలన ఆరోగ్యంగా ఉంటారని అలాగే ఇక్కడున్న ఆటగాళ్లు మన దేశం తరుపున కూడా ఆడాలని కోరుకుంటున్నాను అని ఆటలలో ఓటమి గెలుపులు సాధారణమే గెలిచిన వారు ఎక్కువ ఓడిన వారు తక్కువ అని కాదు గేమ్స్ లో అందరూ సమానులే అని తెలియజేశారు, అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ చేతుల మీదుగా విన్నర్స్ టీం ఆత్మకూర్ కు షీల్డ్ మరియు 50,000 రూపాయలు రాజా మరియు రమేష్ సహకారం తో మరియు రన్నర్స్ టీం ఎర్రగుంట్ల కు షీల్డ్ మరియు 25,000 వేల రూపాయలు గిరిబాబు సహకారం తో బహుమతి అందజేశారు..ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మరియు గుత్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు, క్రీడాకారులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగినది...

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27)** స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా చౌక దుకాణల్లో సరుకులను సులభతరంగా తీసుకోవచ్చని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని గ్రామ సచివాలయంలో రేషన్ కార్డుదారులకు ఆయన స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం అందులో భాగంగా స్మార్ట్ కార్డులను అందజేస్తుందన్నారు. ఇప్పటి వరకు వేలి ముద్రలు పడక రేషన్ సరుకులు తీసుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని, ఇప్పుడు వేలి ముద్రలు పడకపోయిన స్మార్ట్ కార్డును స్కాన్ చేసి సరుకులు తీసుకోవచన్నారు. ఏటీఏం కార్డు తరహాలో ఉండే ఈ స్మార్ట్ కార్డులో కార్డు దారుడి ఫోటోతో పాటు కుటుంబ సభ్యులు , ప్రభుత్వ గుర్తింపు ముద్ర మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణ యాదవ్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా"డిజిటల్ బుక్" పోస్టర్లు ఆవిష్కరణ




**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడానికి "డిజిటల్ బుక్" ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుల వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నగరంలోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో "డిజిటల్ బుక్" కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. మొదటగా "డిజిటల్ బుక్" పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు అండగా, ప్రభుత్వం కార్యకర్తలపై బనాయిస్తున్న అక్రమ కేసులను, అన్యాయాలను డిజిటల్ బుక్ ద్వారా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేయాలని, పార్టీకోసం కష్టపడే కార్యకర్తకు జగనన్న అండగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ , నగరపాలక సంస్థ మేయరు, డిప్యూటీ మేయర్లు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన కొణిదల నాగబాబు సామినేని ఉదయభానుకు శుభాకాంక్షలు తెలిపిన సందు పవన్



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మాజీ శాసన సభ్యులు, %చీ=% జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో, విజయవాడ విద్యాధరపురంలో %చీ=% జిల్లా జనసేన పార్టీ నూతన కార్యాలయం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యాలయా న్ని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు కొణిదల నాగబాబు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గుడివాడ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సందు పవన్ పాల్గొని, జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీకి చెందిన నాయకులు కొల్లూరి కిరణ్, సీతాల రామకృష్ణ, గార శేఖర్, వీరమహిళ నాయకురాలు సీతాల సుభాషిని, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు వడ్డే గిరి, తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో కుల గణన చేపట్టాలి

### బీసీ కులాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలి

### అక్టోబర్ 4న సదస్సుకు పెద్ద ఎత్తున తరలి రావాలి - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు

**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** జన గణనలో కుల గణన చేపట్టాలని బీసీ కులాల జనాభా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిపిఐ అనంతపురం జిల్లా సమితి పేర్కొంది. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి అధ్యక్షతన ఎన్ జీ ఓ హోంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాజకీయ పార్టీలు, కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా ఐదు నుండి 15 శాతం మధ్యలో ఉన్న అగ్రకులాల నాయకులు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు కానీ 50 శాతం నుంచి 70 శాతం మధ్యలో ఉన్న బీసీ కులాల నాయకులు చిన్నచిన్న పోస్టులకు అగ్రకులాల వారిని అడుక్కున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదికన బీసీ కులాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారని పేర్కొన్నారు. ఇటీవలే



తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టడం వలన ఏఏ కులాలు ఎంతమంది ఉన్నది అని లెక్క తేల్చింది అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు స్థానిక సంస్థలలో ఎన్నికలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదించారని తెలిపారు. అనంతరం గవర్నర్ ను కలిసి ఆమోదించవలసిందిగా కోరారు. గవర్నర్ కూడా దాన్ని ఆమోదించడం జరిగిందని తెలిపారు. అయితే మన రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు బీసీలను ఎన్నికల సమయంలో జపం చేస్తూనే మరోవైపు కుల గణన చేపట్టడానికి ముందుకు రావడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కులను సాధించుకోవడానికి బీసీ ఎస్సీ, ఎస్టీ మైనారిటీ కుల సంఘాలను ఆహ్వానించి రౌండ్ టేబుల్ ద్వారా కార్యాచరణ చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణమే జనగణలో కుల గణన చేపట్టి స్థానిక సంస్థలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.. ఈ అంశం పైన అక్టోబర్ 4న నగరంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్, మాజీ పార్లమెంట్ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి రంగయ్య, రిటైర్డ్ జడ్జ్ కిష్టప్ప, మాజీ మేయర్ రాగే పరశురాం, సిపిఎం పార్టీ నాయకులు బాలరంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకే శంకర్, బీసీ సంఘాల రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్, ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు సాకే హరి, బీఎస్పీ నాయకులు గోవిందు, ఆర్ఎస్పి నాయకులు శ్రీరాములు, కురుబ సంఘం నాయకులు శివ బాల, బోరంపల్లి ఆంజనేయులు, సిపిఐ నాయకులు అల్లిపీరా ఎల్లుట్ల నారాయణస్వామి నరేష్ చిత్తర్చేడు రామాంజనేయులు జానకి తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ ఆత్మగౌరవం దెబ్బతినేవిధంగా వైసిపి నాయకుల ప్రవర్తన

### తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి

**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):** అసెంబ్లీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై బాలకృష్ణ చేసిన అనుచరిత వ్యాఖ్యలపై అవాకులు చవాకులు తేల్చుతున్నారని పేర్కొన్నారు. బాలకృష్ణ ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా వైసిపి నాయకులు ప్రవర్తిస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి నిప్పులు చెరిగారు. నగరంలోని ఆయన చాంబర్ లో శనివారం మధ్యాహ్నం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి మాట్లాడుతూ బాలకృష్ణను ఇష్టం వచ్చినట్లు వైసీపీ నాయకులు మాట్లాడడాన్ని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి తప్పు పట్టారు. సోషల్ మీడియా వేదికగా గత రెండు రోజులుగా నందమూరి బాలకృష్ణ పై వస్తున్న టీవీ ఛానల్ వార్తలను పత్రికలలో వస్తున్న కథనాలను తీవ్రంగా ఖండించారు. సినీ నిర్మాత బెల్లంకొండ సురేష్ పై జరిగిన సంఘటనపై వైసీపీ నాయకులు పదే పదే మాట్లాడడం సరికాదన్నారు. వారిని కాపాడినామంటూ తీవ్ర దుమారం రేపుతున్నారన్నారు. ఎప్పుడో జరిగిన



దానిపై ఈరోజు సోషల్ మీడియా వేదికగా బాలకృష్ణ ఆత్మగౌరవం దెబ్బతినేవిధంగా వైఎస్ఆర్సిపి నాయకులు ప్రవర్తిస్తున్నారు. సినీ రంగంలో వివిధ అవార్డులతో పాటు అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణను గొప్ప నటుడన్నారు. అలాంటి వారిపై వైసీపీ నాయకులు బురద జల్లుతున్నారన్నారు. ఆయన స్థాయిని దిగజార్చే విధంగా మాట్లాడుతున్నారని బాలకృష్ణను వైసిపి నాయకులు సైకో అంటున్నారన్నారు. అవును ఆయన సైకో కాబట్టే ప్రజలు ఆయన్ని ప్రజాక్షేత్రంలో ప్రజలు గెలిపించుకొని మూడుసార్లు ఎమ్మెల్యేని చేశారని గుర్తు చేశారు. ఖబర్దార్ వైసిపి నాయకుల్లారా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఈసారి జరగబోయే పంచాయతీ ఎలక్షన్లలో మీ ప్రతాపం ఏమిటో తెలపాలన్నారు. అంతేగాని మంచి వారి పట్ల నీచమైన విష సంస్కృతితో మాట్లాడే మాటలను మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత బాబాయిని హత్య చేయించి టిడిపి పైన చంద్రబాబు పైన తప్పుడు ప్రచారం చేసింది మీది కాదా... మిమ్మల్ని ప్రజాక్షేత్రంలో ప్రజలు 11 సీట్లకు దిగజార్చినా కూడా బుద్ధి రాలేదన్నారు. సొంత బాబాయిని గొడ్డలిపోటుకు బలి చేసి హతమార్చిన విష సంస్కృతి మీదని మండిపడ్డారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఆ పదకొండును కాస్త కాపాడుకోండి లేదంటే చేజారి పోతాయి. జీరో స్థానానికి జిగజారితే నష్టపోయేది మీరే. ఆ నష్టాన్ని పూడ్చుకోవాలంటే మీ నోర్లు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కాని కూటమి ప్రభుత్వాన్ని గాని నందమూరి బాలకృష్ణను గాని విమర్శించే హక్కు అర్హత మీకు లేదన్నారు. ఖబర్దార్ వైసిపి నాయకుల్లారా మాట్లాడే టప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. లేదంటే ప్రజా ఆగ్రహానికి గురౌతారని హెచ్చరించారు.

## గుత్తి ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు.

**గుత్తి సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని మన్రో సత్రం నందు శనివారం రంగనాథ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ మరియు గుత్తి మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ఎన్ రంగారావు ఆధ్వర్యంలో ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి , స్టేట్ అడ్వైజర్ నాగపీరయ్య,స్టేట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి,జిల్లా అధ్యక్షులు కే.సుబ్బారెడ్డి హాజరయ్యారు. ముందుగా వారికి గుత్తి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు పూల పుష్పం అందజేసి శాలవాగప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని ప్రతి ఒక్క కరస్పాండెంట్లు ఒకే తాటి మీద ఉండి ప్రైవేట్ స్కూల్స్



సమస్యలపై పోరాటాలని అలాగే ఎవరి పాఠశాలలో వారి పాఠశాల విద్యార్థులకు సరైన విద్యాబోధన అందించాలని అప్పుడే ప్రైవేట్ పాఠశాలల పై తల్లిదండ్రులు విద్యార్థులు మక్కువ చూపుతారని ఏ సమస్య అయినా పరిష్కరించడానికి మన యూనియన్ ముందుంటుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అపుష్మ యూనియన్ లో గుత్తి మండలంలో మండలాలు వారిగా యూనియన్ ఇక్కడ ఏర్పడడం రాష్ట్రంలోని ఇది మొదటిదని ఇలాగే అందరూ ఐకమత్యంతో ఉండి యూనియన్ ను ముందుకు నడపాలని పిలుపునిచ్చారు. ఈ




కార్యక్రమంలో స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ కుసుమ పుల్లారెడ్డి , స్టేట్ అడ్వైజర్ నాగపీరయ్య , స్టేట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి , జిల్లా అధ్యక్షులు కే.సుబ్బారెడ్డి,గుత్తి మండల ప్రెసిడెంట్ ఆర్.నాగరంగారావు, వైస్ ప్రెసిడెంట్ డి. షేక్షావలి, సెక్రటరీ డి.రామకృష్ణ,కోశాధికారి సి.యోగిందర్,ఈసీ మెంబర్స్ కె ఎన్ ఎల్. ప్రసాద్, కృష్ణయ్య,కిరణ్ కుమార్ రెడ్డి, విద్యాధర్, మరియు కరస్పాండెంట్లు రెహనా పాఠశాల ముంతాజ్ రామాంజనేయులు బేగం,కోనంగి కృష్ణ,వేదమూర్తి రామాంజనేయులు మరియు అన్ని పాఠశాలల కరస్పాండెంట్లు యాజమాన్యం పాల్గొన్నారు.

## కాటికాపర్లకు పెన్షన్లు అసెంబ్లీలో కూటమి ప్రభుత్వానికి అభినందనలు

### - జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు జానయ్య

**ఎమ్మిగనూరు,సెప్టెంబర్, 27,(రిపబ్లిక్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం టౌన్ నందు రాష్ట్రంలోనూ కాటికాపర్లకు పెన్షన్ బీమా లేక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారి సమస్యలను గమనించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ 2024 ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని మంత్రాలయం నియోజకవర్గము నుంచే ఏర్పాటు చేసి, పలు జిల్లాల్లో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేయడంతో నిన్నటి దినమున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలతో కాటికాపర్లకు పెన్షన్ బీమా ఇవ్వాలని మాట్లాడించడం అభినందనీయం ఎందుకంటే కర్నూలు, అనంతపురం, ప్రకాశం, చిత్తూరు,గుంటూరు,విజయవాడ నంద్యాల,పుట్టపర్తి, కడప ఇంకా కొన్ని జిల్లాలలో ఇతర కులాలు చనిపోతే వారికి గుంతలు తీసి ఖననం చేసేది మాదిగలు. ఇంకా కొన్ని జిల్లాలలో మాలలు ఖననం చేస్తారు. మాల,




మాదిగలు చాలీచాలక డబ్బులను తీసుకొని వాళ్ల ఆరోగ్యాలను పాడు చేసుకుంటూ వృత్తిని అలానే కొనసాగిస్తున్నారు. ప్రధానంగా ఆదోని డివిజన్ ప్రాంతం నందు మాదిగలే,ఎక్కువ చనిపోయిన వారికి గుంతలు తీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాటికాపర్లు 1,45000 లక్షలు మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసి, వెంటనే వీరి వృత్తిని త్వరగా గుర్తించి గుర్తింపు కార్డులు,పెన్షన్, బీమా ఇప్పించేంతవరకు పోరాడుతామని నేడు మంత్రాలయం టౌన్ నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ



మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమల,జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాదిగరత్నం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం నాయకులు దేవరపాటి అనిల్ కుమార్, మారెన్న, గోపాల్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం నియోజకవర్గం నాయకులు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షులు గాడిమోడి నరసింహులు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో నష్టపోయిన నంద్యాల జిల్లా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## :- ఏ.రాజశేఖర్ (ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి)

**పాములపాడు సెప్టెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల జిల్లాలో ఖరీఫ్ లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నంద్యాల జిల్లా ఏపీ రైతు సంఘం కార్యదర్శి ఏ.రాజశేఖర్ పాములపాడు మండల ఏపీ రైతు సంఘం 2వ మహాసభల సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను, వరదలు వల్ల రైతన్న పూర్తిగా పూర్తిగా నష్టపోయి అప్పుల భారంతో ఉన్న రైతులను ఆదుకోవాలని జిల్లాస్థాయిలో నష్టపోయిన రైతాంగం అంచనావేసి రబీ సీజన్ సీజన్లో విత్తనాలు, ఎరువులు సబ్సిడీలు ఇవ్వాలని, రైతులకు పూర్తిగా రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.



జిల్లా వ్యాప్తంగా పసుపు, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, మిరప,ఉల్లిగడ్డ వంటి పంటలు వేసి, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి, రైతులను ఆదుకోవాలని జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు- కే.నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి- టి.వెంకటేశ్వరరావు, రైతు సంఘం సీనియర్ నాయకుడు బి.రామేశ్వరావు, ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు- డి. స్వామన్న పాల్గొన్నారు. అనంతరం ఏపీ రైతు సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రైతు సంఘం నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా కే.నాగేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శిగా టి.వెంకటేశ్వరరావు, మరో 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# నందిగామలో ఆయుష్ వైద్య కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విన్నపం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్)** అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ నియోజక వర్గంలో ఆయుష్ వైద్య కళాశాల స్థాపనకు రాష్ట్ర శాసనసభలో సంబంధిత శాఖ మంత్రులకు విన్నవించారు. ఈ కళాశాల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశా లు, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. నందిగామ ప్రాంతం సీఆర్డీఏ పరిధిలో ఉండటం వల్ల హైదరాబాద్ %-% విజయవాడల మధ్య మంచి అనుసంధానం కలిగి ఉండటం, కళాశాల ఏర్పాటుకు అనుకూల పరిస్థితిగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా, నందిగామలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే ఈ ఆసుపత్రికి శంకుస్థాపన జరగడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం 50 పడకల ఆయుష్ ఆసుపత్రిని మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆయుష్ హాస్పిటల్ కోసం నందిగామ మున్సిపాలిటీలో 3 ఎకరాల 8 సెంట్ల భూమిని ఇప్పటికే కేటాయించినట్లు పేర్కొన్నారు. నందిగామలో ఆయుష్ వైద్య కళాశాల ఏర్పాటు జరిగితే ప్రాంత అభివృద్ధి తోపాటు ఆరోగ్య సౌకర్యాలు మరింతగా మెరుగుపడతాయని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆశాభావం వ్యక్తం చేశారు.


# "శాసన మండలి చైర్మన్ గౌరవించండి"

## : సభ బహిష్కరించిన వైఎస్సార్సీపీ సభ్యులు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్)** అమరావతి: శాసన మండలి చైర్మన్ కు తగిన గౌరవం ఇవ్వకుండా, సభామర్యాదలను ఉల్లంఘిస్తున్న కూటమి సభ్యుల తీరును తీవ్రంగా ఖండించిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు, గురువారం అసెంబ్లీ ముందు నిరసనకు దిగారు. "చైర్మన్ ను గౌరవించండి", "సభా సంప్ర దాయాలను కాపాడండి" అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీనిర్వహించారు. శాసన మండలి లోపల కూడా నిరసన కొనసాగించిన వైఎస్సార్సీపీ సభ్యులు, సభా పద్ధతుల్ని తుంగలో తొక్కే ప్రయత్నాలకు ఇది ప్రతిఘటన గా పేర్కొన్నారు. చైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కూటమి నేతలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# "క్యూలైన్‌లో కలెక్టర్, కమిషనర్ -అధికారం కంటే సేవకు ప్రాధాన్యం"





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనానికి భక్తుల రద్దీ నెలకొన్న వేళ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సాధారణ భక్తుల్లా ఉచిత క్యూలైన్‌లో నిలబడిఅమ్మవారిని దర్శించుకున్నారు. %నబవబవ% లైన్ లో నిలిచి భక్తులతో మమేక మవుతూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పాలనా వ్యవహారాల్లో నిత్యం బిజీగా ఉండే ఉన్నతాధికారులు నిరాడంబరంగా క్యూలో నిలిచిన దృశ్యాలు భక్తులలో సంభ్రమాన్ని కలిగించాయి. క్యూలైన్‌లోని మౌలిక సదుపాయాలను వారు స్వయంగా పరిశీలించి, చెత్త బుట్టలు, ఫ్యాన్లు లేని సమస్య లను గుర్తించారు. వీటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "గంటా పదిహేను నిమిషాల్లో చక్కటి దర్శనం లభించింది. ధ్వజస్తంభాన్ని స్పృశించే అవకాశం కూడా కలిగింది," అని వారు మీడియా కు వెల్లడించారు. ఇప్పటికే లక్ష మందికి పైగా భక్తులు దర్శించు కున్నారని, రాత్రి వరకు ఈ సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. వీరిద్దరి నిరాడంబర తపై భక్తులు ప్రశంసలు కురిపిం చారు. ఛత్తీస్‌గఢ్ నుండి వచ్చిన ఓ మహిళ "క్యూలైన్ సౌకర్యాలు బాగున్నాయి" అని చెప్పగా, కాకినాడ జిల్లా నుండి వచ్చిన నక్క రాంబాబు కుటుంబం "ఇలాంటి అధికారుల వినయం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

**ఎన్టీఆర్ జిల్లా సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్)**

**ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవా ల్లో భాగంగా పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన విజయ నర్తనం మరియు కొండపల్లి ఉత్సవ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు ఆతిథ్యం వహించగా, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి హాజరయ్యారు.
అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజల్ని ఆకట్టుకున్నాయి. గురువులకు ప్రత్యేకంగా



సత్కారాలు నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నందిగామ పట్టణం:** స్థానిక 9వ వార్డులోని శ్రీ శివ నాగేంద్ర స్వామి దేవాలయం (పుట్ట) వద్ద దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ లలితా త్రిపురసుందరి అమ్మవారి అలంకారం, పూజా



కార్యక్రమా లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నం బుచ్చిబాబు, రాటకొండ రమణ, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు. భక్తులు విరివిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా

# వేంపెంట గ్రామ కంభం.మోహన్ గౌడ్ ఎంపిక

## :-జి.రవీంద్రారెడ్డి(మండల కన్వీనర్)

**పాములపాడు సెప్టెంబర్ 27 రిపబ్లిక్ న్యూస్:-** నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంఛార్జి-మాండ్ర.శివానంద రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గౌరు.వెంకట రెడ్డి ల ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల బిసి సెల్ అధ్యక్షుడిగా వేంపెంట గ్రామానికి చెందిన కంభం.మోహన్ గౌడ్ ను నియమించడం జరిగిందనిమండల కన్వీనర్-జి.రవీంద్రా రెడ్డి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వేంపెంట గ్రామ ప్రజలు, అభిమానులు పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన కంభం.మోహన్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.



మొదటినుండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేసినందుకు నాకు ఈ బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఐటీ %డ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కు, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు నియోజవర్గం ఇంచార్జ్ గౌరు.వెంకట్ రెడ్డి లకు పాములపాడు మండల నూతన బీసీ సెల్ అధ్యక్షుడు-కంభం.మోహన్ గౌడ్ ప్రతి ఒక్క జిల్లా, నియోజవర్గ, మండల నాయకులకు, వేంపెంట గ్రామ నాయకులు సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ, ఆదిరెడ్డి, గంటా.రమేష్, లేనిన్ బాబు, బాలస్వామి, ధర్మావరం.మల్లేష్, అప్పారాల.చంద్రశేఖర్ గౌడ్, శంకరాములు నాయక్, గంటా.మధు సుధాకర్,నెమలి రమణారెడ్డి, తదితర నాయకులకు, గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వాళ్ళందరూ కూడా మళ్లీ బిసి సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్ కు శు భాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.


# వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్)** మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఇటీవల ఎన్టీఆర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**చందర్లపాడు మండలం** తోటరావులపాడు గ్రామం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండ్ల జానయ్య మేనల్లుడు కటారపు రాంబాబు వివాహం సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలిసి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన, వారి కుటుంబ సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



**నందిగామ పట్టణం:** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ భవన్ లో నిర్వహించిన 7వ వార్డు పార్టీ కార్యకర్త మిరియాల సునీల్ వివాహానికి కూడా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు హాజరై



వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భాలలో ఆయన పార్టీ కార్యకర్తలతో పరస్పర అభినంద నలు పంచుకొని, వారి కృషిని ప్రశంసించారు.

# అమ్మవారు స్త్రీ శక్తికి ప్రతీక- అమ్మవారి దర్శనం ఆనందదాయకం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్)** నవరాత్రి ఉత్సవాల ఆరవ రోజు శనివారం నాడు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కనకదుర్గమ్మ తల్లి లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కృష్ణా జిల్లా కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం తన సతీమణి స్వర్ణకుమారి మరియు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన చైర్మన్ బొర్రా గాంధీ, ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.
తరువాత నెట్టెం రఘురాం మాట్లాడుతూ "అమ్మవారు స్త్రీ శక్తికి ప్రతీక. ఆమె మహిమను చూసి లక్షలాది భక్తులు తరలి రావడం దానికి స్పష్టమైన ఉదాహరణ. మా కుటుంబానికి అమ్మవారి దర్శనం స్ఫూర్తిదాయకం. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి'



పథకం ఫలప్రదంగా ఉంది. మహిళలు మరింత ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ అమ్మవారు ఆశీర్వదించాలని, కరుణించాలని ఆమెను ప్రార్థించాం" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్




యేదుపాటి రామయ్య, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు రాళ్లపల్లి మాధవ్, ఉత్సవ కమిటీ సభ్యులు నెలకుర్తి వెంకటరావు, పచ్చవ మల్లికార్జున, రేపాకుల శ్రీనివాస్, శివప్రసాద్, చలసాని రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి డిపార్ట్మెంట్ అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

## :జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు సురక్షితంగా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ఈ మేరకు ఆర్డీవోలు, తహశీల్దార్లు, నీటిపారుదల, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిత్యం అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు.

# అంబారుటలో బతుకమ్మ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

## మూడు రోజుల పాటు నాటికలు, నృత్యాలతో కళా ప్రదర్శనలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ సెప్టెంబర్27 (రిపబ్లిక్ న్యూస్(** అంబారుట గ్రామంలో బతుకమ్మ పండుగ ప్రారంభమైన 100 సంవత్సరాల పూర్ణతను పురస్కరించుకొని మూడు రోజులపాటు నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలు మాజీ సర్పంచ్ మరియు ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాని ఆధ్వర్యంలో వేడుకగా సాగుతున్నాయి. ప్రారంభ వేడుకకు ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ నాయకులు కేదార్నాథ్ శర్మ మరియు నందిగామ పట్టణ వన్ ఎస్ఐ అభిమన్యు హాజరై, జ్యోతి ప్రజ్వలనం చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించబడిన "మాధవ వర్మ" అనే నంది అవార్డు పొందిన నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ నాటకం ఆధారంగా రూపొందిం చిన కథలో విజయవాడకు సమీపంలోని ఇంద్రకీలాద్రిపై జరిగిన ఒక పురాణ గాథను నాట్య రూపంలో చూపించారు. కథ ప్రకారం, మాధవ వర్మ అనే రాజు కుమారుడు ఆనందవర్మ తన ప్రేయసితో రాసలీల చేస్తూ మునుల తపోవనం అయిన ఇంద్రకీలాద్రిని అపవిత్రం చేస్తాడు. దీన్ని చూసి మునులు కోపించి అమ్మవారిని ప్రార్థిస్తారు. అమ్మవారు ఆగ్రహించి శాపం ఇస్తారు. తరువాత మాధవ వర్మ చేసిన భక్తిపూర్వక ప్రార్థనల ద్వారా అమ్మవారు ప్రత్యక్షమై శాపాన్ని తొలగించి వారిని సద్గతులు పొందేలా చేస్తారు. ఈ కథ ఆధారంగా భక్తులు ఇంద్రకీలాద్రిపై అమ్మవారు కొలువై ఉన్నారనే విశ్వాసాన్ని కొనసాగిస్తున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఇలాంటి నాటకాలు, నృత్యాలు, జానపద కళలు స్థానిక ప్రజల్ని ఎంతో ఆకట్టుకుంటున్నాయి. మిగతా రెండు రోజులు కూడా వివిధ కార్యక్రమాలతో ఉత్సవాలు కొనసాగనున్నాయి.

# బషీరాబాద్ హనుమాన్ దేవాలయం లో వెలిసిన భవాని మాత

## 9 రోజులు 9 రూపాల్లో అమ్మవారు

## 15 సంవత్సరాలు గా నిర్వహిస్తున్న శివకుమార్ తనయుడు మల్లేశం మంగళవారం అన్నదాన కార్యక్రమం








**బషీరాబాద్ సెప్టెంబర్ 27 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ మండల కేంద్రంలో ని హనుమాన్ దేవాలయం(ధర్మ కర్త మాజీ ఎమ్మెల్లే నారాయణ్ రావు) లో వెలిసిన భవాని మాత పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఒక్కో అవతారం లో ప్రజలకు దర్శనం ఇస్తూ ప్రతి రోజు భజన కార్యక్రమల తో ప్రతేక పూజలను అందుకుంటున్నారు. గత 15 సంవత్సరాలు గా అమ్మవారి విగ్రహం మరియు అమ్మవారు నిమజ్జనం వరకు అంత తానై స్థానిక పెద్దలు శివకుమార్ తనయుడు మల్లేశం నిర్వహిస్తు అమ్మవారికి 9 రోజులు నిత్య పూజ కార్యక్రమాలు జరుపుతున్నారు. అమ్మవారి నిమజ్జనం రోజు తేదీ 30 మంగళవారం రోజు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం పూజలను హనుమాన్ దేవాలయం పూజారులు జయరాం చారి, రాఘవేందర్ చారి, దేవాలయం ఇంచార్జి సిద్దార్థ్ మదినే భజన మండలి, మహిళ భక్తులు లు నిర్వహిస్తున్నారు.

# పైప్ లైన్ పైపై నే

## ఎంపిడిఓ కార్యాలయం పక్కనే ఇలా



మట్టి పైన పైప్ లైన్



ఎంపిడిఓ కార్యాలయం కంపౌండ్ వాలు పక్కనే పైప్ లైన్

**బషీరాబాద్ సెప్టెంబర్ 27 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ ఎంపిడిఓ కార్యాలయం పక్కనే పైప్ లైన్ పైపైనే వేశారు. కార్యాలయం పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ మరమ్మతులకు గురైంది ఈ వాటర్ ట్యాంక్ కు సంబందించిన బోరు నుండి నీటిని ఇందర్చేడ్ రోడ్డు పక్కన గల వాటర్ ట్యాంక్ కి కలెక్షన్ ను అనుసంధానం చేశారు. విచిత్రం ఏమిటి అంటే పైప్ లైన్ ను మట్టి తవ్వి వెయ్యలేదు ఎలా తెచ్చారు అలాగే అమర్చారు. ఇదేంటని ప్రశ్నించిన ప్రజలకు మాకు అధికారులు ఇలాగే అమర్చమన్నారు అలాగే అమర్చామ్ అని సమాధానం ఇస్తున్నారు. పైప్ లైన్ చుట్టురా నివాసం ఉన్నవారు రాకపోకల విషయం లో మరియు వాహనాలను ఆ పైపులైన్ పైకి ఎక్కించి తీస్కొని పోయే సమయం లో ఇబ్బందులు తలేతుతున్నాయి మరియు బిగించిన పైపులు కూడా చెడి పోతున్నాయి. అధికారుల కార్యాలయం పక్కనే ఇలా ఉందేంటని ప్రజలు అశ్చర్యపోతున్నారు.




కాలనీ నివాసం ముందు పైప్ లైన్

# పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా

# కొండా లక్ష్మణ్ బాపూజి 110వ జయంతి వేడుకలు

**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 27,( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పద్మశాలి సేవ సంఘం అధ్యక్షుడు భోగ రాజేశం గారు ,సంఘ సభ్యులందరు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి దొరకాలంటే ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారన్నారు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరం వినిపించారని తెలిపారు.90 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో



ఢిల్లీలో దీక్ష చేశారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన ధ్యేయమని చెప్పి మాటకు కట్టుబడి చివరి నిమిషం వరకు చిత్తశుద్ధితో ఉద్యమించారని గుర్తు చేసారు.నిజం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం,చేనేత సహకార ఉద్యమం చేశారు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,పద్మశాలి పోపా సంఘం అధ్యక్షుడు దాసరి రామస్వామి,పోపా సంఘ ఉపాధ్యక్షురాలు మాచర్ల నవ్య,మండల బాధ్యులు గాజేంగి అశోక్‌యువజన సంఘం ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,మాజీ అధ్యక్షుడు తాటిపాముల విశ్వనాథం ,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,సంఘం సభ్యులు మ్యాకల కాంతారావు మ్యాకల రమేష్, వాసం దిలీప్,గుట్ట సత్యనారాయణ,భూమేశ్వర్,రాజేశం,లక్ష్మీనారాయణ , ,మధు,మాచర్ల మారుతి,ఆనందం,బొద్దుల శివ సంఘం ,అష్టమ వాడ పెద్దలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలకి అండగా నిలిచేందుకు..

# డిజిటల్ బుక్ తీసుకొచ్చిన వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ.



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27)** వైయస్సార్సీపి కార్యకర్తలు కోసం డిజిటల్ బుక్ యాప్ ను లాంచ్ చేసిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.
కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ఆ సంఘటనలను డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలి అని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మన కార్యకర్తల కోసం అన్యాయానికి గురైన ఏ కార్యకర్త అయిన డిజిటల్ బుక్ ను ఉపయోగించుకొని రెండు రకాలుగా డిజిటల్ బుక్ పనిచేస్తుంది మొదటిది **https://db.weysrcp.com/** లింక్ ను ఓపెన్ చేయగానే మొబైల్ నెంబర్ ఎంటర్ చేస్తే ఓటిపి అడుగుతుంది దాన్ని ఎంటర్ చేయగానే లొకేషన్ కెమెరా పర్మిషన్ అడుగుతుంది. అది మీరు ఇవ్వగానే మొదట మీకు జరిగిన అన్యాయం గురించి వివరాలు అడుగుతుంది. మీరు నమోదు చేయాలి. ఆ తర్వాత మీ దగ్గర ఏమైనా అన్యాయానికి సంబంధించిన ఫోటోగ్రాఫ్ ఆధారాలు ఇంకా ఏదైనా ప్రూఫ్ ఉంటే నమోదు చేయాలి. ఆ తర్వాత డిజిటల్ బుక్ లో స్టోర్ అయిపోతుంది.
రెండోవ పద్ధతి.. టెలిఫోన్ నెంబర్ 040-49171718 ఈ నెంబర్ కు ఫోన్ చేస్తే వైఎస్సార్సీపీ కార్యకర్తలకు జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్కు ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ఫోన్ చేసిన వెంటనే సౌండ్ వస్తుంది వెంటనే ఫిర్యాదు చేయాలనుకునేవారు తమకు జరిగిన అన్యాయం, తమ ఏ నియోజకవర్గం చేస్తున్నారో చెప్పాలి. ఆ తర్వాత ఎవరిమీద కంప్లీట్ చేస్తున్నారో జరిగిన అన్యాయం ఏమిటో చెప్పాలి అని తెలిపారు.. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి నాయకులపై హత్యలు,దాడులతో పాటు అక్రమ కేసులు పెడుతున్నారు. పాణ్యం నియోజవర్గంలో కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. చట్టం అందరికి ఒకేలాగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ఒకలాగా వైయస్సార్సీపి నాయకులకు ఒకలాగా పోలీసులు ప్రవర్తిస్తున్నారని తెలిపారు.
ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. రెడ్ బుక్ కు దీటుగా డిజిటల్ బుక్ పనిచేస్తుందని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలియజేశారు.
అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మంచి పాలన అందిస్తామని తెలిపారు.. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తిలేదని వైఎస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,




పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం పరిధిలోని మండలలా పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, అనుబంధ విభాగాల వివిధ హెూదాల్లో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

## -మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్




**మెదక్ జిల్లా (రిపబ్లిక్ న్యూస్)సెప్టెంబర్ 27**నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. శనివారం హవేలి ఘనపురం మండల పరిధిలో నూతనంగా రూ 43 కోట్లతో ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ (ఏటిసి) ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగాల కోసమే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.యువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, నాగరాజు టీజీఐఐసి జోన్ మేనేజర్ శ్రీవాణి ఏటీసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్



**సెప్టెంబర్ 27 మెదక్ జిల్లా ( రిపబ్లిక్ న్యూస్)** వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందనిమెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు. ఇటీవల మెదక్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల వరదల్లో కొట్టుకుపోయిన హవేలి ఘనపూర్ మండలానికి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ 5 లక్షల చొప్పున మొత్తం రూ 10లక్షల చెక్కులను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పంటలు నష్టంతో పాటు ఇతర ఆస్తి నష్టాలపై అధికారులు అంచనా వేశారన్నారు. భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యేసంజయ్ కుమార్ ను కలిసిన రాయికల్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మనల వెంకటి




**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 27, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంగం లో జరిగిన ఎన్నికల్లో హెూరా హెూరి పోరులో కొడిమియాలభాస్కర్ పై 11 ఓట్లతో తేడా తో గెలుపొందిన మానాల వెంకటి మొదటి సారి జగిత్యాల్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి పూలగుచ్చంతో శాలువతో సత్కరించారు
ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ మీ సంఘానికైనా మీ పట్టణానికైనా మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఏ పని అయినా చెప్పండి నేను చేసెటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ మాజీ కోప్షన్ మె%శీ%బర్ డాక్టర్ మహేందర్ బాబు అజయ్ తదితరులు ఉన్నారు

# జీవన్గీ గ్రామాని సందర్శించిన ఎమ్మెల్లే

## ప్రజలు అప్రమత్తం గా ఉండండి ఎమ్మెల్లే మనోహార్ రెడ్డి




**బషీరాబాద్ సెప్టెంబర్ 27 (ప్రజా రిపబ్లిక్)**బషీరాబాద్ మండలం జీవన్గీ గ్రామాన్ని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తహసీల్దార్ సాహిదా బేగం తో కలిసి సందర్శించారు. ముంపు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలు అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు నిఘాలాగా ఉండాలని సూచించారు. జీవన్గీ గోశాల లో గల్లంతయిన 130 పశువుల గురించి అడిగి తెలుసుకున్నారు. పశువుల గాలింపు కోసం ఎస్ డి ఆర్ ఏ బృందాన్ని రంగంలోకి దింపారు గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్లే వెంట వెంకటేష్ మహారాజ్, పీఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి. మాణిక్ రెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,సర్పంచ్ రాములు, చందర్ నాయక్,మునీర్,సిద్దు మదినే తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 27(,రిపబ్లిక్ న్యూస్)**ఎమ్మిగనూరు పట్టణ ఏడో వార్డు నందు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ టిడిపి అధ్యక్షులు ఎం బి మహేష్ కదిరి కోట షాలేము వార్డు ఇంచార్జ్ అంబేద్కర్ నాయకులు సూరి కనికే నాగరాజు వార్డు సభ్యులు శ్రీనివాసులు మోనే వీరేషు సచివాలయ సిబ్బంది శ్యామ్ ప్రసాద్ వార్డ్ కమిటీ సభ్యులు అబ్రహాము రాజు జాంగిర్ శంకరు తాదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వము సవరించిన జీఎస్టీ





**ఓర్వకల్ ప్రతినిధి, సెప్టెంబర్ 27, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** శనివారం ఓర్వకల్లు మండలంలోకేంద్ర ప్రభుత్వము సవరించిన జీఎస్టీ స్లాబ్ ల కారణంగా పేద ప్రజలు ఆర్థికంగా లబ్ది పొందుతున్న సందర్భంగా కూటమి ప్రభుత్వము సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ మాసో ఉత్సవంలో భాగంగా శనివారం నాడు ఓర్వకల్లు మండల పరిధిలోని వివిధ గ్రామ సచివాలయాల యందు కొత్తగా ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన నిత్యావసరముగా వినియోగించే వస్తువులపై జిఎస్టి వివిధంగా తగ్గింది దానివల్ల ఎంత లబ్ది పొందుతున్నాము అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. నన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో అసిస్టెంట్ డిప్యూటీ కమిషనర్ జిఎస్టి నిర్మల పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది, ఓర్వకల్లు గ్రామ సచివాలయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి వెంకటరమణయ్య పంచాయతీ కార్యదర్శి నాగరాజు గ్రామ పెద్దలు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 29వ తేదీన వరల్డ్ హార్ట్ డే కార్యక్రమం



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27)**



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29వ తేదీ, నాడు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమంఆసుపత్రి అదనపు డీఎంఈ %ు% సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బులు మరణాలకు ప్రధాన కారణమవుతున్నాయి. వీటిని నియంత్రించడానికి ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, ధూమపానం మానడం, మద్యపానం తగ్గించడం వంటి జీవనశైలి మార్పులు చాలా అవసరం. ప్రజలు తమ గుండె ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి అని సూచించారు. అనంతరం కార్డియాలజీ విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కర్నూలు వైద్య కళాశాల అదనపు డీఎంఈ %ు% ప్రిన్సిపల్, డా. చిట్టి నరసమ్మ మాట్లాడుతూహైపర్‌టెన్షన్, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, ఒత్తిడి (స్ట్రెస్) వంటివి గుండె సంబంధిత వ్యాధుల ప్రధాన కారకాలు. ముందస్తు పరీక్షల ద్వారా వీటిని సమయానికి గుర్తించి నియంత్రించవచ్చు. ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం ఒకసారి గుండె ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం అని వివరించారు.కార్యక్రమంలో ఈ హాస్పిటల్ నోడల్ ఆఫీసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, కార్డియాలజీ విభాగ వైద్యులు డా. కిరణ్ కుమార్ రెడ్డి, డా. ప్రశాంత్, డా. రాజ్ కుమార్, డా. రవి కిరణ్, పీజీలు, కార్డియాలజీ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కాలనీలో వసతులు సమకూర్చండి

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 27, (రిపబ్లిక్ న్యూస్ )**



ఎమ్మిగనూరు పట్టణంలో మైనారిటీ కాలనీ ఏర్పడి 29 సంవత్సరాలైనా అభివృద్ధికి నోచుకుపోవడం ప్రజా ప్రతినిధుల వైఫల్యానికి నిదర్శనం మైనార్టీ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా మాయ మాటలతో మైనార్టీ కాలనీ ప్రజలను మోసం చేస్తున్న ప్రజా ప్రతినిధులు మైనార్టీ కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజ్ లు,వీధిలైట్లు ఏర్పాటు చేసి ఆ కాలనీ ప్రజలను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున వర్షంలోనే మైనార్టీ కాలనీ ని పరిశీలన చేసిన సిపిఐ బృందం. సిపిఐ నాయకులు మైనార్టీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల ముమ్మర తనిఖీలు

**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 27,( రిపబ్లిక్ న్యూస్):-**



బండి ఆత్మకూరు మండలం, నారపు రెడ్డి కుంట బీట్ పరిధిలోని సంత జూటూరు వద్ద అటవీ అధికారులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. శనివారం తెల్లవారుజామున బండి ఆత్మకూరు రేంజర్ నాసిర్ ఝా ఆధ్వర్యంలో సంత జూటూరు బస్టాండ్ ఆవరణలో అటవీ సిబ్బంది రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టారు. అంతకు ముందు అటవీ సిబ్బంది నారపురెడ్డి కుంట నుంచి పెట్రోలింగ్ నిర్వహించారు. తర్వాత ముఖ్యమైన కూడళ్ల వద్ద నాకాబందీ నిర్వహించి వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. అక్రమంగా కలప తరలించడం, వన్య ప్రాణులను తరలించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారపురెడ్డి కుంట శిక్షణ ఆఫీసర్ కాశీం వలి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనం సకల పాప హరణం

## -శ్రీ లలితా దేవిగా అమ్మవారి దర్శనం



**బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 27,( రిపబ్లిక్ న్యూస్):-** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఓంకార క్షేత్రానికి తరలివచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉమాదేవి అమ్మవారు శ్రీ లలితా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగప్రసాద్ ఆధ్వర్యంలో అర్చకులు చక్రపాణి అమ్మవారిని శ్రీ లలితా దేవిగా అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేక రుద్రాభిషేకం కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పోతిరెడ్డి మురళి మోహన్ రెడ్డి ఆయన సతీమణి లక్ష్మీదేవిలు పూజల్లో పాల్గొని స్వామి,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు వసతి సదుపాయాలు కల్పించారు. భక్తుల ఇక్కడ పూజలు అనంతరం కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి చేరుకొని అక్కడ స్వామి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు.

# జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

## కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

**సెప్టెంబర్ 27 ( రిపబ్లిక్ న్యూస్) మెదక్**



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పీ సి.ఈ.ఓ ఎల్లయ్య , లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.

జిల్లాలోని 21 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానా కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ కేటగిరీలలో మహిళా రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లాలోని మొత్తం 21 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 జెడ్.పి.టి.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా జిల్లాలోని 21 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 2 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 4 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 9 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 4 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 6 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 3 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27)**



ఇటీవల అనంతరైజ్డ్ లోన్స్ కొత్త అనే రకమైన సైబర్ నేరాలు జరుగుతున్నాయని , దసరా పండుగ దగ్గరలో ఉండటంతో ప్రత్యేక ఆఫర్లు అంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ శనివారం తెలిపారు.అనుమతి లేకుండా కొందరు వ్యక్తుల పేర్ల మీద రుణాలు తీసుకోబడినాయని , బ్యాంకులలో మాత్రం లావాదేవీలు జరగని విధంగా చూపబడుతున్నాయన్నారు. సిబిల్ స్కోరు పరిశీలించినపుడే ఇటువంటి బయటపడుతున్నాయన్నారు. కొన్ని లోన్లు ఇప్పటికే చెల్లించబడినట్లు , కొన్ని రుణాలు చెల్లించబడలేదని, కొన్ని రుణాలు కొత్తగా చూపబడుతున్నాయని తెలుస్తోందన్నారు.

ఈ సమస్య క్రెడిట్ రిపోర్ట్ , ఆర్థిక ర్యాంక్, భవిష్యత్తులో రుణం తీసుకోవడంలో సమస్యలు, వ్యక్తిగత ఆర్థిక పరిస్థితులపై తీవ్రమైన ప్రభావంచూపుతుందన్నారు. జొన్నగిరికి చెందిన ఒక వ్యక్తి యొక్క క్రెడిట్ రిపోర్ట్ పరిశీలించినప్పుడు, అతని పేరులో 2 కొత్త లోన్లు చూపబడుతున్నాయి. అతను ఈ లోన్లు ఎప్పుడూ తీసుకోలేదని , తన బ్యాంక్ లో ఖాతా పరిశీలించినప్పుడు ఎలాంటి రికార్డులు లేవని గుర్తించాడు. ఈ లోన్లు అతని సిబిల్ స్కోరును తక్కువగా చూపించడంతో పాటు , రుణం తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు.

ఎమ్మిగనూరు కు చెందిన ఒక మహిళ తన సిబిల్ రిపోర్ట్ చెక్ చేసినప్పుడు, ఒక లోన్ ఇప్పటికే చెల్లించబడినట్లు చూపబడింది, మరో లోన్ వాస్తవానికి తీసుకోలేదు. కానీ రిపోర్ట్ లో చూపబడింది. ఈ మోసం కారణంగా ఆమె క్రెడిట్ స్కోర్ తగ్గిపోయిందని , క్రెడిట్ కార్డ్ కోసం అప్లై చేయలేకపోయింది.

**ప్రజలకు సూచనలు...**

సిబిల్ స్కోర్ మరియు క్రెడిట్ రిపోర్ట్ ను ఆరు నెలలలో ఒకసారి తనిఖీ చేయించాలి.

అనుమతి లేకుండా మీ పేర్ల మీద రుణాలు ఉన్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత బ్యాంకు ను లేదా ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్ ని సంప్రదించాలి.

పోలీసు / సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేయాలి.

భవిష్యత్తులో సైబర్ లోన్ మోసాల నుండి రక్షణ పొందడం అత్యంత ముఖ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.

# లోక కళ్యాణ మేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పథకాలు

## అర్హులైన వీధి విక్రయదారులందరికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు చేరవేయడం జరుగుతుంది

## -కమిషనర్ పి. విశ్వనాథ, కర్నూలు నగరపాలక సంస్థ







**కర్నూల్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27)**

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం 'ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త' లో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఈ రోజు శనివారం ఉదయం 11 గం. లకు "లోక కళ్యాణ మేళ" కార్యక్రమని ను న్యూ కౌన్సిల్ హాల్, కర్నూలు నందు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమము కమీషనర్ పి. విశ్వనాథ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో కమీషనర్ పి. విశ్వనాథ మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలపై వివిధ శాఖలతో సమన్వయము చేసుకొని అర్హులందరికీ పథకాలను చేరవేయుటకు నిర్వహించడం జరుగుతుంది. అర్హులైన లబ్ధిదారులందరు ఋణములు కొరకు ఆన్లైన్ చేసుకోవాలని, రుణాలు సక్రమంగా చెల్లించిన వారికీ మొదటి విడత ఇచ్చే ఋణము రూ.10000/- నుంచి రూ.15000/-, అలాగే రెండవ విడత ఇచ్చే ఋణము రూ.20000/- నుంచి రూ.25000/- పెంచడం జరిగింది అని తెలియజేసారు.

ఈ కార్యక్రమములో మెప్మా పిడి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులందరూ డిజిటల్ ఆర్థిక లావాదేవీలపై అవగాహనా పెంపొందించుకొని కాష్ బ్యాక్ సౌకర్యాని ఉపయోగించుకోవాలి మరియు పిఎం స్వనిధి ద్వారా తీసుకునే రుణాలకు తక్కువ వడ్డీకే లభిస్తాయి మరియు సకాలంలో చెల్లిస్తే 7% వడ్డీ రాయితీ కూడా వస్తుంది. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించిన సుమారుగా 1000 మంది కొత్త వీధి వ్యాపారస్తులను నమోదు చేయడం జరిగింది. వీరందరికీ కొత్త నిబంధనల మేరకు బ్యాంకుల ద్వారా రూ.15000/- ఋణము మంజూరు చేయడం జరుగుతుంది అని తెలియజేసారు.

ఈ కార్యక్రమము నందు లేబర్ డిపార్టుమెంటు, ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంటు, డిజిటల్ అగ్రిగేటర్, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు మరియు వివిధ బ్యాంకులకు సంబందించిన సిబ్బంది హాజరై వీధి వ్యాపారస్తులకు అమలు పరిచే కేంద్ర మరియు రాష్ట్ర పథకాలైన (పి ఎం జె జె బి వై), (పి ఎం ఎస్ బి వై),( పి ఎం జె డి వై,) (ఈ శ్రమ్,) (ఎఫ్ ఎస్ ఏ ఐ ) క్యూ ఆర్ కోడ్, ఉద్యమ రిజిస్ట్రేషన్ మొదలగు పథకాలపై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమము హెల్త్ డిపార్టుమెంటు సహకారముతో వీధి వ్యాపారస్తులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది.

ఈ రోజు కార్యక్రమములో సుమారుగా 100 కొత్త అప్లికేషన్స్ రావడం జరిగింది మరియు వివిధ బ్యాంకుల ద్వారా 30 మంది వీధి వ్యాపారస్తులకు సుమారు 8.50 లక్షలకు సంబంధించిన ఋణాలు పంపిణీ చేయడం జరిగినది. అలాగే 50 మంది వీధి వ్యాపారస్తులకు డిజిటల్ అగ్రిగేటర్ ద్వారా క్యూఆర్ కోడ్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.

# గాండ్లపల్లె శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం పూజలు

## సరస్వతమ్మ హరినాథం దంపతుల సమక్షంలో స్వామివారికి పూజలు

**చౌడేపల్లి ప్రతినిధి రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27.:** (చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం 0 చౌడేపల్లె మండలంలోని గాండ్ల పల్లె గ్రామంలో వెలసివున్న అతి పురాతనమైన శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం పూజలు సరస్వతమ్మ హరినాథం దంపతులు విశేష పూజలు నిర్వహించారు ఆలయం లోపలినీటితో శుద్ధపరిచి గడపలకు గుమ్మాలకు పసుపు కుంకుమ సింధూరంతో బొట్లు పెట్టి మామిడి ఆకుల తోరణాలు కట్టి స్వామి వారి విగ్రహాన్ని నీటితో శుద్ధపరిచి పసుపు కుంకుమ సింధూరంతో బొట్లు పెట్టి ప్రత్యేకమైన రంగురంగులపూలతో అలంకరించి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజించారు పాలు పెరుగు నెయ్యి ఆపిల్ పండ్లు అరటి పండ్లు దానిమ్మ పండ్లు ద్రాక్ష పండ్లు మిశ్రమంతో పంచామృతం చేసి దేవదేవునికి నైవేద్యంగా పెట్టి అభిషేకము వస్త్రాలంకరణ అష్టోత్రము ఆకు పూజ హనుమాన్ చాలీసా శ్రీ హనుమాన్ భుజంగ స్తోత్రం వంటి వి పారాయణం చేసిప్రత్యేక పూజలు నిర్వహించారు దేవునికి నెయ్యి దీపాలు వెలిగించి అగరవత్తులు వెలిగించిఉమలపాకులతో ఆకు పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతులు ఇచ్చి భక్తిశ్రద్ధలతో స్వామివారిని






పూజించి ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి ఎంతో శక్తివంతుడని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఇష్టదైవమని ఆయనకు తమలపాకుల దండ సింధూరం సమర్పించిన భక్తులకు ఎలాంటి కష్టాలు దరిచేరవు అని భక్తుల విశ్వాసం అలాంటి స్వామివారి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు అన్నారు భక్తులకు తీర్థ ప్రసాదములు పంపిణీ చేశారు జై హనుమాన్ జై శ్రీరామ్ శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం అంటూ గోవింద నామస్మరణలతో ఆలయంలోపల భక్తుల నినాదాలతో ఆలయం కిటకిటలాడింది ఈ కార్యక్రమాలు అన్నియు ఆలయ ధర్మకర్తలు సరస్వతమ్మ హరినాథం వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు

# చిత్రేణిపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం






**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పి ప్రమోద్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాలలో రాత్రి బస, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్రేణి పల్లి గ్రామం నందు రుద్రవరం సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులను పై ఆరాదీశారు ప్రస్తుత పరిస్థితులపై గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు.
శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాలబాలికల పై జరిగే నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాల బారిన పడకూడదని, గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల జరిగే అనార్థాల గురించి తెలియజేశారు. అపరిచితుల కాల్స్, లింకులు క్లిక్ చేయరాదని, బ్యాంకు ఖాతాల ఓటిపిలు ఎవరికి చెప్పకూడదని మోసపూరిత ఏపికే ఫైల్ పై ప్రజలకు అవగాహన చేస్తున్నారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన చేశారు. గ్రామాలలో ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే భాధ్యత పోలీసు అధికారులకు ఉంటుందని, అందుకోసం గ్రామాలలోని ప్రజలు తమ వంతు భాధ్యతగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామాలలోని యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఏదైనా ఆపదలో ఉంటే పోలీసు సహాయం కొరకు 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి లేదా 9121101171 నెంబర్‌కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని రుద్రవరం సబ్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

# భూముల్లో కార్బన్ కంటెంట్ శాతాన్ని పెంచే పద్ధతులపై దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని భూముల్లో కార్బన్ కంటెంట్ శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో భూముల్లో కార్బన్ కంటెంట్ శాతాన్ని పెంచే అంశంపై నాబార్డ్ డిడి, డ్వామా పిడి, సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో భూముల్లో కార్బన్ శాతం పెంపుపై చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం జిల్లాలో భూముల్లో సగటు కార్బన్ కంటెంట్ 0.3 శాతం మాత్రమే ఉందని, దీన్ని కనీసం 0.75 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆమె సూచించారు. కార్బన్ కంటెంట్ పెంపు కోసం సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు, పంటల మార్పిడి, సంవత్సరంలో 365 రోజుల పాటు పంటల సాగు, పంట అవశేషాలను భూమిలో కలపడం వంటి చర్యలు రైతులు చేపట్టాలని సూచించారు. బయోచర్ (బొగ్గు పొడి) వాడకం కూడా భూమి నాణ్యతను మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. రైతుల పొలాల్లో టిష్యూ వెదురు కలపను విస్తృతంగా పెంచడం ద్వారా బయోచర్ తయారీకి అవసరమైన ముడి పదార్థం సులభంగా లభిస్తుందని, దీనివల్ల భూముల్లో కార్బన్ శాతం పెరగడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని తెలిపారు. నాబార్డ్ డీడీ కార్తికేయ మాట్లాడుతూ, వెదురు కలప పెంపుకు అనువైన భూములను గుర్తించి ప్రణాళిక సిద్ధం చేసే దిశగా ఇప్పటికే పరిశీలనలు జరుగుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, సంబంధిత వ్యవసాయ అనుబంధ రంగ శాఖలతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జిల్లాలో భూమి నాణ్యతను పెంచడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, రైతులకు ఆర్థిక లాభాలు కలిగించడం వంటి అంశాల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి త్వరితగతిన అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నాబార్డ్ డీడీఎం కార్తికేయ, డ్వామా పీడీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు 4న ఆర్థికసాయం

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం**

అమరావతి **సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని లక్షలాది మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. అర్హులైన ప్రతి డ్రైవర్‌కు రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. వచ్చే నెల (అక్టోబర్) 4వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఈ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 2.9 లక్షల మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లు ప్రయోజనం పొందనున్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 'సూపర్ సిక్స్' పథకాలు, ఎన్డీయే కూటమి మేనిఫెస్టో హామీల అమలుపై జరిగిన చర్చలో భాగంగా ముఖ్యమంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. అర్హత ఉన్న ప్రతి డ్రైవర్‌ను ప్రభుత్వం ఆదుకుంటుందని, వారి సంక్షేమానికి అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.
"ఈ పథకానికి అర్హులుగా 2,90,234 మంది డ్రైవర్లు ఉన్నారు. ఏదైనా కారణాలతో లబ్ధిదారుల జాబితాలో అర్హులైన వారి పేరు లేకపోతే... వారి సమస్యలను పరిష్కరించి వారినీ లబ్ధిదారుల జాబితాలో చేరుస్తాం. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో స్కీంను వర్తింపచేస్తాం. ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి యేటా రూ.435 కోట్ల ఖర్చు అవుతుంది. గత ప్రభుత్వం రూ.12 వేలు మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందించేందుకు నిర్ణయించింది" అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు సంబంధించిన మరో ముఖ్యమైన విషయాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. పెండింగ్‌లో ఉన్న చలాన్లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమస్యలు ఉన్న డ్రైవర్లు వాటిని క్లియర్ చేసుకున్న వెంటనే వారికి కూడా ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంపై రాష్ట్రంలోని ఆటో, క్యాబ్ డ్రైవర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# అపార్ ఐడి ప్రక్రియను వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల అపార్ ఐడి (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత విద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్లో అపార్ ఐడి ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మీజిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థుల విద్యా పురోగతిని ట్రాక్ చేయడానికి అపార్ ఐడి కీలక సాధనమని, దీనివల్ల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చని తెలిపారు. 138 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న16,102 మంది విద్యార్థులలో 11,301 మందికి అపార్ ఐడి పూర్తయిందని ఇంకా 4,801 మంది విద్యార్థుల ఐడీలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. పదవ తరగతి సర్టిఫికెట్ లోని పేరు, డేట్ ఆఫ్ బర్త్ మరియు ఆధార్ లోని పేరు, డేటాఫ్ బర్త్, తల్లి తండ్రి పేర్లు సమానంగా ఉంటేనే అపార్ ఐడి జనరేట్ అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం సమీప ఆధార్ కేంద్రానికి వెళ్లి రు.50/-ల రుసుము చెల్లించి అపార్ ఐడి జనరేట్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ అప్డేట్ గాని పిల్లలందరి చేత సంబదిత కళాశాలల ప్రిన్సిపాల్ లచే ఆధార్ జనరేట్ చేయించుకొని అపార్ ఐడి రిజిస్ట్రేషన్ చేయించేలా ఆదేశాలు జారీ చేయాలని డివిఈఓ, డీఈఓ లను కలెక్టర్ సూచించారు. అలాగే 1962 ప్రభుత్వ మరియు ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న 3,30,135 మంది విద్యార్థులలో 2,72,193 మందికి అపార్ ఐడి పూర్తయిందని, మిగిలిన 57,942 మందికి అపార్ ఐడీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో 40,798 మంది చిన్నారులలో 24,936 మందికి అపార్ ఐడి పూర్తి కాగా, ఇంకా 15,894 మందికి ఐడీలు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మొత్తం 87,679 అపార్ ఐడీ రిజిస్ట్రేషన్ లను వేగవంతంగా పూర్తి చేసేందుకు డిఈఓ, డివిఈఓ, ఐసిడిఎస్ పిడిలు పూర్తి స్థాయిలో దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బర్త్ సర్టిఫికెట్ లేని పక్షంలో సంబదిత ఆర్డీఓల దగ్గర లేట్ బర్త్ రిజిస్ట్రేషన్ అప్లై చేసుకొని బర్త్ సర్టిఫికెట్ పొంది ఆధార్ కార్డ్ జనరేట్ చేయించుకుని అపార్ ఐడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఈఓ జనార్దన్ రెడ్డి, డివిఈఓ శంకర్ నాయక్, ఐసిడిఎస్ పిడీ లీలావతి, జీఎస్డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఉద్యోగులకు క్రీడా సామాగ్రి కోసం

# రూ 1.50 లక్షల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీలలో జరగనున్న 7వ రాష్ట్ర రెవెన్యూ క్రీడా సాంస్కృతికోత్సవాలలో పాల్గొనబోయే నంద్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల కోసం జిల్లా కలెక్టర్ రూ.1,50,000/- ల చెక్కును ఏపిఆర్ఎస్ఏ నంద్యాల జిల్లా కార్యవర్గానికి అందజేశారు. రెవెన్యూ సిబ్బంది క్రీడలకు అవసరమైన మెటీరియల్, స్పోర్ట్స్ కిట్స్ కొనుగోలు మరియు ఇతర ఏర్పాట్ల కోసం ఈ ఆర్థిక సహాయం అందజేయడం పట్ల జిల్లా రెవెన్యూ కుటుంబ సభ్యులందరూ కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుభాకర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు, ముఖ్యంగా అశక్తి కలిగిన సిబ్బంది తమ వివరాలను నమోదు చేసుకుని ఈ క్రీడల్లో పాల్గొనడానికి సమాయత్తం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కామేశ్వర రెడ్డి, ఏపిజేఏసీ జిల్లా చైర్మన్ %ఏ% ఏపిఆర్ఎస్ఏ జిల్లా కార్యదర్శి రామచంద్ర రావు, ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి శూలం విజయ శేఖర్, జిల్లా సహాధ్యక్షులు పత్తి సత్య శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి నాగరాజు, కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి రామాసంజీవ రావు, గౌరవ సలహాదారు రవీంద్ర ప్రసాద్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండలంలో కుండపోత వర్షాలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** గత రెండు దినములుగా ఆత్మకూరు మండలంలో శనివారం పలుచోట్ల కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆత్మకూరు మెయిన్ రోడ్ల పైన, వీధులు జలమయమయ్యాయి. ఆత్మకూరులోని భూవనాసి వాగు నిండి కురుకుందా, నందికుంట, సంగమేశ్వరం లకుకు రాకపోకలు నిలిపివేయడం తో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోజువారి కూలీలు, పొలం పనులకు వెళ్లేవారు వర్షాల కారణంగా పనులకు పోలేక ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ సిబ్బంది రహదారిపై రెండు వైపులా నిలబడి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా- ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సి ఏ రాములు దగ్గరఉండి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## కుండపోతగా కురుస్తున్న వర్షాల కారణంగా

# రాకపోకలకు ఇబ్బందులు







**ఆత్మకూరు, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):** మండలంలోని బైర్లుటి గ్రామానికి సమీపాన గల బుడ్డా వెంగల్ రెడ్డి సిద్దాపురం ఎత్తిపోతల పథకం సిద్దాపురం చెరువు కుండపోతగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువు నుండి నిండి శ్రీశైలం, విజయవాడ, గుంటూరు రహదారిగా ఉన్నటువంటి సంజీవ్ నగర్ తండా-బైర్లూటి మధ్య గల అలుగు ప్రాంతం నిండిపోయి ప్రజల రాకపోకలకు భారీగా ఇబ్బంది ఏర్పడింది. దీని కారణంగా ఆ ప్రాంతంలో నివసించే ప్రజల రాకపోకలకు, అక్కడ విధులను నిర్వర్తిస్తున్నటువంటి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారికి, అటవీ శాఖ వారికి విధులకు హాజరయ్యే దారి లేక పలు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ శాఖ వారు గత రాత్రి నుంచి ఆ రహదారి పైన బస్సులు, ఇతర వాహనాల రాకపోకలను నిలిపి వేయడం జరిగింది. ప్రధానంగా ఈ రహదారి సింగిల్ రోడ్ రహదారి కావడంతో ప్రతిరోజు అటుగా వెళ్లే వాహనాలు రాకపోకలకు పలు ఇబ్బందులు కలుగుతూ ఉన్నాయి. దీని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి .ఈ పరిస్థితుల్లో అలుగు పారడం మరొక ఇబ్బందికరమైన విషయము. దీనికి సమీపవాసులైన గిరిజన ప్రజలు, తండావాసులకు ఇబ్బంది కలుగుచున్నది.

# ఈవీఎం గోదాములను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




**నంద్యాల బ్యూరో,సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం టేక్కే మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎంలను భద్రపరిచిన గోదాములను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. గోదాముల వద్ద వేసిన సీళ్లను కలెక్టర్ వారి సమక్షంలో పరిశీలించగా, ఈవీఎంల భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు సక్రమంగా ఉన్నాయో లేదో ఆమె సమీక్షించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేసి తనిఖీలను అధికారికంగా నమోదు చేశారు. ఈవీఎంల గోదాముల వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ గార్డులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆమె ప్రత్యేకంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, తాసిల్దార్ సత్య శ్రీనివాసులు, ఎలక్షన్ డిటి మనోహర్, రాజకీయ పార్టీల తరపున కాంగ్రెస్ నుండి సయ్యద్ రియాజ్ బాషా, వైఎస్సార్సీపీ నుండి సాయిరాం రెడ్డి, టిడిపి నుండి శివరామిరెడ్డి, సిపిఎం నుండి నరసింహులు, బిజెపి నుండి కసెట్టి చంద్రశేఖర్ హాజరై పర్యవేక్షణలో పాల్గొన్నారు.

# ఎస్సీల రిజర్వేషన్లు 20 శాతం పెంచాలి.




**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**మాల సంఘాల ఐక్య వేదిక,మాల న్యాయవాదుల ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సర్కిల్ నుండి సాయిబాబా నగర్, పద్మావతి నగర్, మున్సిపల్ కార్యాలయం, చామకాలువ మీదుగా పెద్ద చర్చి హోలీ క్రాస్ చర్చి కేథడ్ రోల్ చర్చి సర్కిల్ వరకు యాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో మాలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాల సంఘాల జేఏసీ నాయకులు కడియం సాంబశివుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం జయప్రదంగా సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తులబిల్లి అశోక్ బాబు, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు లెక్క భూషణం, మాల మహానాడు నాయకులు దస్తగిరి,దేవదాసు, దేవాంతకుడు, చిన్నయ్య న్యాయవాదులు లింగమయ్య దండు పుల్లన్న రాజేంద్రప్రసాద్ చింతల్ ,అంబేద్కర్, కేశవ, శ్రీకాంత్, మాల ఉద్యోగుల నంద్యాల జిల్లా అధ్యక్షులు సుబ్బన్న నాయకులు మద్దయ్య, వెంకటేశ్వర్లు వెంకటరమణ, రాజశేఖర్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు. ఎస్సీల వర్గీకరణ తగదని ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 20 శాతం వరకు పెంచాలని ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థలలో కూడా ఎస్సి విద్యార్థులకు రిజర్వేషన్ కల్పించాలని మాల ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బాబు నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు లక్క భూషణం గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు భారత రాజ్యాంగాన్ని నిర్వీరం చేసే విధంగా ప్రభుత్వాల వ్యవహరిస్తున్నాయని వారు పేర్కొన్నారు ప్రభుత్వాలు దళితులను విడగొట్టి విభజించు పాలించే విధానాన్ని అనుసరించడం తగదు అన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# పోషణ సంరక్షణ అవగాహన సదస్సు

## సిడిపిఓ సఫర్నిసా బేగం

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 27, (రిపబ్లిక్ న్యూస్):**
గుడికల్ గ్రామములో పోషణ మా కార్యక్రమంలో సీడీపీఓ సఫరాన్నిసా బేగం మరియు సూపర్ వైజర్స్ సురేఖ సూచరిత నాగలక్ష్మి , సుధవతి , ప్రీతి మహాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమమును నిర్వహించారు పోషణ లో తండ్రి పాత్ర పిల్లల ఆరోగ్యం భవిషత్తు కే బలం తల్లితో పాటు తండ్రి సహకారం పిల్లల పెంపకంలో సమాన బాధ్యత ఆరోగ్యమైన పిల్లల కోసం తల్లిదండ్రులు ఇద్దరు సమానంగా కృషి చేయాలి. పిల్లలలో పోషకహర లోపం లేకుండా ఉంటే చదువు లో అట పాటలలో ప్రతిభ కనబరుస్తారని చెప్పడం జరిగినది పిల్లలకు జంకు ఫుడ్ ఇవ్వరాదని పండ్లు కూరగాయల పోషకాలు కలిగిన ఆహారం ఇవ్వాలని ఆరోగ్యం గా ఉంటారని తెలియజేశారు. గుడికల్ సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ తదితరులు అందరూ పాలుగొన్నారు.



# త్వరలో తుంసి చెరువుకు కృష్ణమ్మ జలాలు





**శాంతిపురం సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**కుప్పం నియోజకవర్గంలోని ప్రతి చెరువు కృష్ణమ్మ నింపాలని ఒక గొప్ప సంకల్పంతో మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సంకల్పించారు పాత్రలో మొట్టమొదటిగా కుప్పం మండలంలోని పలమసముద్రం చెరువుకు నీళ్లు నింపడం జరిగింది అదే కోణంలో చుట్టుపక్కల ఉన్న చిరునాన్ని నీరుతో నింపుతూ ఉండగా శాంతిపురం మండలం తులసి పెద్దచెరువుకు నీరు నింపడం కొరకు అధికారులు నిర్ణయించుకున్నారు అందులో భాగంగాతుమ్మిశి పెద్ద చెరువు నుండి బెండపల్లి చెరువు వరకు హంద్రీనీవా నీరు వదులటకు చెరువులో ఉన్న ముళ్ల చెట్లను తొలగించాలని అధికారులు తెలిపారు ఈరోజు శనివారం ఉదయం 11-00 గంటలకు పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎన్.ఉదయ్ కుమార్ గారు క్లస్టర్ ఇంచార్జ్ లు జి ఎన్. రాజేంద్రప్రసాద్ గారు , పివీ నాగరాజు గారు, సింగిల్ విండో చైర్మెన్ గోపాల్ గారు , మండల మాజీ అధ్యక్షుడు విశ్వనాథ్ నాయుడు గారు, గుంజర్లపల్లి సర్పంచ్ విజయరామిరెడ్డి గారు, నడింపల్లి సర్పంచ్ బాలు గారు, యూనిట్ ఇంచార్జీలు ,నారాయణస్వామి గారు, అంజినేయరెడ్డి గారు, ఆర్ఎస్ మణి గారు, బాలు గారు, తుమ్మిసి మాజీ ఎం పి టి సి రామచంద్ర నాయుడు గారు, మాజీ రెస్కో వైస్ ఛైర్మన్ చలపతి గారు ,అబకాలదొడ్డి మాజీ ఎంపీటీసీ వెంకటేశ్ గారు ,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ నాగరాజు గారు నడింపల్లి గోవిందరాజులు గారు , సీనియర్ నాయకులు సింగిరి శ్రీనివాసులుగారు, శేఖర్ గారు,నాగరాజు గారు , బి.కె మంజు నాథ్ గారు, ఈ నారాయణ రెడ్డి గారు,ఈ రమేశ్ గారు ,మంజునాథ్ గౌడు, శివ గారు ,బాలాజీ గారు, మునిరాజ్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటించాలి: కల్హేర్ ఎంపీడీవో రమేష్ బాబు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలోని రైతువేదికలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో రమేష్ బాబు మాట్లాడుతూ.. ఎన్నికలను నియమ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు ఎన్నికల సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం ఇవ్వకుండా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు.



# ఉమ్మడి మెదక్ జిల్లాలో 241 మద్యం దుకాణాలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28రిపబ్లిక్ న్యూస్**
ఉమ్మడి మెదక్ జిల్లాలో 251 మద్యం దుకాణాలు ఉన్నాయని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ అన్నారు. సంగారెడ్డి లోని కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంగారెడ్డిలో అత్యధికంగా 101, మెదక్ -47 సిద్దిపేట- 93 ఉన్నట్లు చెప్పారు. ఈనెల 27 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు. 23న డ్రా తీయనున్నట్లు వివరించారు. ఒక్కో దుకాణానికి రూ.3 లక్షలు టెండర్ ఫీజు చెల్లించాలన్నారు.




# నూతన జేసీబీ పూజ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం డోవూర్ ఆప్తులు కాంగ్రెస్ నాయకులు శివన్న నూతన జెసిబి ప్రారంభం లొంకా హనుమాన్ దేవాలయం ముందు పూజలో కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి యజమాని శివన్న కి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అలాగే పిసిఆర్ గారికి శివన్న బ్రదర్స్ శాలువాతో సన్మానం చేసి స్వీట్ ఇచ్చారు.వారితోపాటు శేరి రాజు తాజా మాజీ సర్పంచ్ శివన్న. రాజు యాదవ్. వెంకట్ రెడ్డి %pacs% డైరెక్టర్ మాజీ.ఆకాష్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు.బీ రాజు. శ్రీకాంత్ స్వామి . అనిల్ రెడ్డి.శిరోమణి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొన్న చెట్టు వాహనంపై ఊరేగిన స్వామివారు

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు పొన్న చెట్టు వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అంతకు ముందు స్థానిక శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో నిర్వహించిన పొన్నచెట్టు వాహన పూజలో . భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పొన్న చెట్టు వాహనంపై పురవీధుల గుండా రథం సేవపై బయల్దేరగా మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.



# ఉప్పుమాడిగే లో సాదా బైనామల కొరకై రెవెన్యూ సదస్సులో 26 అప్లికేషన్లు పరిశీలన పూర్తి......

## గిరిదవార్ దాసరి పద్మయ్య

**రాయికల్ రూరల్ సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం ఉప్పుమడిగే గ్రామంలో 2020లో సాధ బైనామాల కొరకై అప్లికేషన్ పెట్టుకున్న వారికి ఈరోజు ఉప్పుమడిగలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశామని గిరిదవార్ దాసరి పద్మయ్య తెలిపారు 2020లో మీ సేవలో అప్లికేషన్ పెట్టుకున్న వారికి మాత్రమే ఈ సాదా బైనావాలు క్లియర్ చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు అందాయని మళ్లీ ఆలస్యం కాకుండా ఇప్పటికి ఇప్పడే పరిష్కారం అయిపోతుంది ఈ రెవెన్యూ గ్రామంలో 26 అప్లికేషన్లు వచ్చాయని వాటిని పరిష్కరించాలని ఈ సందర్భంగా దాసరి పద్మయ్య తెలిపారు
కొత్త వాటిని ప్రభుత్వం సూచించే విధంగా తర్వాత చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు జూన్ నెలలో ఉచిత సాదా బైనామాలు వచ్చాయని కాని కొత్త వాటిని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చినా విధంగా తర్వాత చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు



# రాయికల్ మెరుసేవా సంఘం ఆధ్వర్యంలో భవాని సేవా సమితి ద్వారా బోనాల ఉత్సవాలు

**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మేరు సేవా సంఘము ద్వారా ఏర్పాడి జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో భవాని సేవా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బోనాల ఉత్సవాలు జరుగాయి రాయి జనార్ధన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెరు సేవా సంఘం ద్వారా 15 సంవత్సరలా నుండి దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరూపుతున్నామని ఆయన తెలిపారుఈ సందర్భంగా మొదలు హనుమాన్ టెంపుల్ నుండీ ఇటిక్యాల్ ఎక్స్ రోడ్ ద్వారా బోనాలు ఎత్తుకొని పోతురాజులా సయ్యాటలతో డిజె సౌండ్ లతో పిల్లలతో నూత్యాలు చేస్తూ మహిళలు పెద్ద ఎత్తున జాతరగా ఏర్పడ్డారు తండోప తండాలుగా ప్రజలు గుమిగుడి ఈ బోనలను చూడడం ఒక విశేషం కాగ రాయికల్ పట్టణ ప్రజలు అందరు ఈ భవాని సేవా సమితి వారిని అభినందిస్తూ ఇలాగే ప్రతి సంవత్సరం జరపాలని కోరారు రాయికల్ పోలీసులు ఏఎస్ఐ దేవేందర్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు



# స్మార్ట్ రేషన్ కార్డులు ఇంటింటికీ పంపిణీ



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 27, (రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు, శనివారం పట్టణంలోని 5వ వార్డులో మాజీ కౌన్సిలర్ రంగస్వామిగౌడ్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మంచి ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను ఇంటింటికీ తిరిగి కార్డుదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయికల్ చండీ పరివార్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం



**రాయికల్ పట్టణం సెప్టెంబర్ 27**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గుడికోట కేశవనాథ దేవాలయంలో చండీ పరివార్ ఆధ్వర్యంలోఅన్న ప్రసాదం కు దాదాపు వందల మంది వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు 721 సంవత్సరాల క్రితం కట్టిన కేశవనాత ఆలయంలో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం తయారయ్యు కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్ తెలిపారు

# యర్రతివారిపల్లిలో నూతన కమిటీల ఏర్పాటు పైన సమావేశం





**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ 27**
కమిటీ విధివిధానాలపై చర్చలు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కమిటీలు ఆదర్శం....మదనపల్లె వైసిపి ఇన్ ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ స్పష్టం. నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరైన సజ్జల రామకృష్ణ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపిలుమళ్ళీ వైసిపి అధికారంలోకి రావడం, జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం ఖాయమని, గతంలో ప్రతి కార్యకర్త చేసిన కృషి అమోఘం, తిరిగి అదే విధంగా పని చేద్దాం... గతంలో జరిగిన పొరపాటు మళ్ళీ జరగదు..మళ్ళీ మనం అధికారం లోకి రావడం ఖాయం... జగన్ 2.0 లో కార్యకర్తలకే అగ్రస్థానం అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కమిటీ, ప్రతి మున్సిపల్ వార్డుకు కమిటీ, ఆ కమిటీ సూచనల మేరకు పని చేస్తూ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేద్దాం,ఈ కమిటీల సూచనలు,సలహాలతో రాబోయే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన వుంటుందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పుంగనూరు నియోజకవర్గంలో పెద్దాయన మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వెల్లడించారు. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా మొదటిసారి మాజీ సిఎం, వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కమిటీలు పూర్తి చేశారు.ఈ సందర్భంగా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కమిటీల ఏర్పాటు, విధివిధానాలపై పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం యర్రతివారిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశానికి వైసిపి అతిరధ మహారధులు సజ్జల రామకృష్ణారెడ్డి,రాజంపేట ఎమ్మెల్యే,అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి,చింతల రామచంద్రారెడ్డి,నారాయణ స్వామి,సునీల్,కొరుముట్ల శ్రీనివాసులు,వెంకట్ గౌడ్,మాజీ ఎంపి రెడెప్ప, మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,వైసిపి మదనపల్లె,పుంగనూరు పరిశీలకులు అనూష రెడ్డి, నాయకులు శ్రీనాథ్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రానికే ఆదర్శంగా కమిటీలు పూర్తి చేయడం శుభపరినామం అన్నారు.పెద్దాయన సూచనలు మేరకు మదనపల్లె నియోజకవర్గంలో త్వరలోనే కమిటీలు పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో కొంతమంది నాయకులు,కార్యకర్తలు పార్టీ అధికారంలోకి తీసుకుని రావడానికి ఎంతో కష్టపడి పని చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.అయితే ప్రస్తుతం కొంతమంది దూరంగా ఉన్నారని,మీరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుండటం ఎంతో బాధ కలిగించింది,మళ్ళీ మీరు పార్టీలో క్రియాశీలకంగా పని చేయండి,మీకు అండగా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,పార్టీ వుందని మీరు గతంలో పార్టీ బలోపేతానికి చేసిన కృషిని అధిష్టానం దృష్టికి తీసుకుని వేళ్ళే భాద్యత మాది అంటూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా వున్న వైసిపి నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పించారు.పార్టీ బలోపేతం కోసం మీరు గతంలో చేసి కృషి పార్టీ ఖచ్చితంగా గుర్తింపు ఇస్తుంది,మీరు మళ్ళీ క్రియాశీలకంగా పని చేయాలని కోరారు చురుకుగా పని చేసే వారు దూరంగా వుండటం ఇటు పార్టీకి, అటూ ప్రజలకు నష్టం కలిగిస్తుందని, మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకుని రావడం కోసం అన్ని మనస్పర్థలు మరచి పని చేయాలని సూచించారు. మళ్ళీ వైసిపి అధికారం లోకి రావడం ఖాయం అని, జగన్ 2.0 లో కార్యకర్తలకే అగ్రస్థానం అని తెలియజేశారు. వారందరూ నిస్సార్ అహమ్మద్ ఇచ్చిన భరోసాకు ఫిదా అయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# రేబిస్ వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం.




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 27)**
నేటి నుండే మీరు నేను సమాజం కలిసి కట్టుగా రేబిస్ వ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం. కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా.కె.చిట్టి నరసమ్మ. రేబిస్ వ్యాధి 100% శాతం నివారించ దగ్గ వ్యాధి అని 2030 నాటికి రేబిస్ వ్యాధి మరణాలు 0 శాతానికి తీసుకురావడమే ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యం అని అందుకు అనుగుణంగా అందరం కలిసికట్టుగా పనిచేద్దాం అని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ పిలుపునిచ్చారు. ప్రపంచ రేబిస్ డే సెప్టెంబర్ 28 ని పురస్కరించుకుని శనివారం మెడికల్ కాలేజీ యందు విద్యార్థులకు రేబిస్ వ్యాధిపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ రేబిస్ నిర్మూలనకు 2025 థీమ్ నేటి నుండే మీరు,నేను, సమాజం మనమందరం బాధ్యత తీసుకొని రేబిస్ వ్యాధిపై సమాజం కు అవగాహన కల్పించడం అని తెలిపారు. కుక్క కాటుకు గురి అయినప్పుడు వెంటనే తీసుకోవలసిన చర్యల గురించి, సామూహిక రేబిస్ టీకాల గురించి వివరించడం, పాఠశాల ల్లో విద్యార్థులకి అవగాహన కలిగించడం,జంతు ప్రేమికుల సంఘాల వారితో సమన్వయం, వీధి కుక్కల విషయం లో అప్రమత్తంగా వుండాలని, పెంపుడు జంతువులు పెంచుకునే వారు విధిగా వాటికి టీకాలు వేయించడం తాము టీకా తీసుకోవడం పనసగా చేయాలన్నారు. అడిషనల్ డి.యం.ఇ %ఉ% సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుక్క కాటుకు పూర్తిస్థాయిలో చికిత్స, సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జోనిటిక్ వ్యాధుల పట్ల శ్రద్ధ చేయరాదని వెంటనే వైద్యుల సంప్రదించాలని ప్రతి ఒక్కరూ రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ కమ్యూనిటీ విభాగపు ప్రొఫెసర్ డాక్టర్ సింధియా శుభప్రద విద్యార్థులకి పిపిటీ ల ద్వారా రేబిస్ వ్యాధి నివారణ, నిర్మూలన చర్యలు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతువుల ద్వారా మనుషులకు వచ్చే వ్యాధులను జోనోటిక్ వ్యాధులు అంటారని కుక్క కాటు ద్వారా మనుషులకు సోకే దాన్ని రేబిస్ అని ఇది వైరస్ ద్వారా వ్యాపిస్తుంది అని నివారణ కు "వన్ హెల్త్ అప్రోచ్" ద్వారా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ విభాగపు అసోసియేట్ ప్రొఫెసర్ డా. రేణుక, డా. ఎలిజబెత్ రాణి అసిస్టెంట్ ప్రొఫెసర్,
డా. పుష్పలత,హరిత, లెక్చరర్ సురేష్, యస్.ఆర్. డా.యాష్మీన్, పి.జీ లు డా .జోహేరా, సుష్మా, హౌస్ సర్జన్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి.లకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి.ఇమామ్

### బి.సి.ల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
సిపిఐ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అధ్యక్షతన శనివారం ఎన్జీవో హోమ్ లో "జనగణనలో కులగణన" రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా డిసిసి జిల్లా అధ్యక్షులు వై.మధు సుధన్ రెడ్డి గారి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ (కేకేసి) రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి. ఇమామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా "జనగణనలో కులగణన" ను తక్షణమే చేపట్టాలని, బీసీ కులాలకు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు కేటాయించాలని తెలిపారు. అనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి మరచిన విషయాన్ని గుర్తు చేశారు. ఇచ్చిన మాటను తప్పిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతూ బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం కల్పించే దిశగా బి.సి.లో ఉన్న అన్ని ఉప కులాలను ఐక్యం చేస్తూ వారి గళాన్ని గట్టిగా వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీలకు మద్దతుగా నిలిచే ప్రతి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఆహ్వానించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ కి ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది. బీసీల సంక్షేమ అభివృద్ధి కేవలం ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. భవిష్యత్తులో బీసీల రిజర్వేషన్ల కోసం నిర్వహించే కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ ద్వారా అండగా నిలుస్తామని తెలిపారు. అదేవిధంగా సమావేశంలో జరిగిన ప్రతి అంశాన్ని బిసిల రిజర్వేషన్ల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ.. ఓ ఉన్మాది..

## జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి





**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఖండించారు.అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి
పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బాలకృష్ణ.. ఓ ఉన్మాది. అతడికి మతిస్థిమితం లేదు. ఉన్మాదంతో పాటు అహం నెత్తికెక్కడంతోనే బాలకృష్ణ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు.బాలకృష్ణ పేరు ఇప్పటికే 'డిజిటల్ బుక్'లో నమోదైందన్నారు. ప్రజాస్వామ్యంలో బాలకృష్ణ వంటి వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.మూడు సార్లు ఎమ్మెల్యే, చంద్రబాబుకు వియ్యంకుడు, మంత్రి లోకేష్‌కు మామగా ఉన్న బాలకృష్ణ వ్యాఖ్యలు చేస్తే సభలో అందరూ చప్పట్లు కొట్టడం వారి పైత్యానికి పరాకాష్టని ఎద్దేవా చేశారు. ఇంతవరకు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించలేదని దేవాలయం వంటి అసెంబ్లీలో కనీసం ఖండించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచకాలనుప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు.వైఎస్ జగన్ వ్యక్తిత్వం ఏంటో చిరంజీవి తన లేఖలో పేర్కొన్నారు.
గతంలో సినీ పరిశ్రమపై చిన్నచూపు చూశారని వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేశారు. కానీ ఈ రోజు అవన్నీ అపద్దాలని తేలిపోయింది. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోదరుడు, మాజీ కేంద్రమంతి చిరంజీవి గతంలో ఏం జరిగిందో తన లేఖ ద్వారా తెలియజేశారు. ఇంతకంటే సాక్ష్యం కావాలా? బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ స్పందించాల్సిన అవసరం ఉంది. అయితే ఆయన ఎందుకు ఊరుకుండిపోయారు.
చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల పై డిప్యూటీ సీఎం ఎందుకు స్పందించలేకపోయారన్నారు.
పవన్ కళ్యాణ్ అధికారం కోసం దాసోహమై చంద్రబాబు వెంట వెళ్తున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోను అమలు చేయాలన్న ఆలోచన పవన్ కళ్యాణ్‌తో పాటు చంద్రబాబుకు, బీజేపీకి లేదు. దీనిపై కూడా ప్రధాని స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో మూడు పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

# ఈ వీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



**అనంతపురం క్లాక్ టవర్, సెప్టెంబర్ 27,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం ప్రధాన కేంద్రంలోపాత ఆర్ డి ఓ కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ శనివారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో తలుపులకు వేసిన సీల్లను పరిశీలించిన అనంతరం సీల్ ను తెరిపించి లోపలికి వెళ్లి ఈవీఎంలు ,వి. వి. ప్యాడ్ లు ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించి తిరిగి గోడౌన్ల తలుపులకు సీల్ చేయించారు. అనంతరం గౌడౌన్ తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోడౌన్ల వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ గదులతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అనుమతి లేనిదే గౌడౌన్ లోపలికి ఎవరిని కూడా అనుమతించరాదని సంబంధిత అధికారులను, సెక్యూరిటీ గార్డులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మరియు ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా కేంద్రంలో ఉన్న ఈవీఎం గోడౌన్లను ప్రతి త్రైమాసానికి ఒకసారి తనిఖీల ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నిరంతర విద్యుత్ సరఫరా, వర్షపు నీటి నిలువ తదితర అంశాలపై దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ కనకరాజు, కలెక్టరేట్ సూపరిండెంట్ కోఆర్డినేషన్ యోగేశ్వరి దేవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తేజ, రాజకీయ ప్రతినిధులు తెలుగుదేశం తరఫున పవన్ కుమార్, బిజెపి ఈశ్వర ప్రసాద్, జనసేన కిరణ్ కుమార్, ఐ ఎన్ సి ఇమామ్ , సిపిఐ బాల రంగయ్యతదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తాను


### మైనార్టీ సంక్షేమ అసెంబ్లీ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే



**అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల్లో మైనార్టీలు మొదటి వరుసలో ఉన్నారని.. మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాల్సిన ఉందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అసెంబ్లీ సమావేశమందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అసెంబ్లీ కమిటీలలోని సభ్యులతో శాసన సభ స్పీకర్, శాసన మండలి ఛైర్మన్ లు సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన మైనార్టీ సంక్షేమ కమిటీ సమావేశంలో సభ్యుని హోదాలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్, మండలి ఛైర్మన్ సభ్యులకు పలు కీలక అంశాలపై సూచనలు, సలహాలు ఇస్తూ దిశానిర్దేశ్యం చేశారు. కమిటీల సభ్యులు మీ ప్రాంతంతో పాటు ప్రతి జిల్లాలోనూ పర్యటించాలని.. మైనార్టీ వర్గాల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. వారి స్థితిగతులపై నివేదికలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీల జనాభ అధిక సంఖ్యలో ఉందన్నారు. ఇక్కడ చాలా మంది నిరుపేదలు ఉన్నారని..వారికి కనీసం నివాస స్థలం, ఇళ్లు లేవన్నారు. మరికొందరు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారికి చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. మైనార్టీలకు ప్రత్యేకంగా రుణాలు, ఆర్థికాభివృద్ధి తోడ్పాటునివ్వాలన్నారు. ఏం చేస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్న అంశాల గురించి క్షేత్రస్థాయికి వెళ్లి తెలుసుకుంటామన్నారు. అన్ని అంశాలను గౌరవ శాసనసభ, శాసనమండలికి నివేదిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.


# మాతృ పూజ ... మన సంస్కృతి

### -దేవరకొండ కౌసల్య






**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 27, (రిపబ్లిక్ న్యూస్):**
గౌరవ్ గార్డెన్ లో దసరా శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహించారు.శాంతినగర్ గౌరవ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారు కాళికాదేవి రూపంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారు ప్రత్యేక శోభతో విరాజిల్లారు. అమ్మవారు
వైభవోపేతంగా దర్శనమిచ్చారు. ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ వారి ఆధ్వర్యంలో మాతృ పూజ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వేడుకలో దేవరకొండ కౌసల్య మాట్లాడుతూ తల్లులు వారి పిల్లల మధ్య ప్రేమ మరియు గౌరవ బంధాన్ని బలోపేతం చేయడానికి మాతృ పూజ వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు.మాతృ పూజ వేడుకలలో భాగంగా పిల్లలు తమ తల్లుల పాదాలకు చందనం రాసి కుంకుమ పూసి తమ తల్లులను పూజించారన్నారు. పిల్లలు తమ తల్లులకు పూల మాలలు వేసి,దీపాలతో హారతినిచ్చి వారి పాదాలను నమస్కరించారు. అనంతరం తల్లులు తమ పిల్లలను ముద్దాడి, హత్తుకొని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. పిల్లలు మరియు తల్లులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ తరం పిల్లలకు మన సాంస్కృతి సాంప్రదాయాలను కలిగి ఉండేటట్లు కుటుంబ తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా పెద్దలను గురవించటం, తల్లితండ్రులను పూజించటం, గురువు పట్ల భక్తి భావాలను పెంపొందించటం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిమ్మల నాగరాజు, డాక్టర్ పంచరత్నం శంకర్ నారాయణ శర్మ , నరేంద్ర, వినీత్ వెంకట తదితరులు పాల్గొన్నారు



# సౌందర్యం .. దివ్య రూపం .. అదే అబయం



**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 27 , (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి రూపంలో భక్తులకు కొంగుబంగారంగా నిలిచి అమ్మవారు దర్శనమిచ్చారు.
శనివారం ఆరవ రోజు అనంతపురం అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ హాజరైయ్యారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ నేతృత్వంలో మరియు పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో




శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆరవ రోజు వైభవోపేతంగా నిర్వహించారు. విద్యుత్ కాంతులతో మండపాన్ని ఏర్పాటు చేసి అమ్మవారికి భారీ పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్, వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ, పాలకవర్గం, సిబ్బంది తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శరన్నవరాత్రులలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా అనంతపురం అర్బన్ బ్యాంకు వారు ఉత్సవాలు నిర్వహించడం శు భ పరిణామమని అందులో నన్ను కూడా భాగ్యస్వామ్యం చేయడం నా అదృష్టమని తెలిపారు. పాలకవర్గం, సిబ్బంది కలిసి ఈ వేడుకలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేయడం ప్రశంసనీయ మన్నారు. అనంతరం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్ మురళీధర్ మాట్లాడుతూ నగరంలో కుల




మత జాతి వర్గ లింగ భేదాలు లేకుండా సమాజ సేవలో అనునిత్యం తమ జీవితాలను అంకితం చేసిన 35 మంది స్వచ్ఛంద సేవకులను ఘనంగా సన్మానించారు. రక్తదానం, విద్యాదానం అన్నదానం, నిరాశలకు ఆశ్రయం ,అనాథ శవాలకు అంత్యక్రియల నిర్వహణ లాంటి కార్యక్రమాలు నిర్వహించి నిజ జీవితంలో వీరు హీరోలుగా కొనియాడ పడుతున్నారన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో భవిష్యత్తులో వారు మంచి ఆయురారోగ్యాలతో మరింత సేవా కార్యక్రమాలు ఈ సమాజానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డేమని ,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్ ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

